ప్రజాశక్తి

శనివారం 28 సెప్టెంబర్ 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

చెవిటికల్లులో పూర్తిగా వరద నీటిలో మునిగిన ఇల్లు

పరిహారంపై పరిహాసం

- వరదలో నిండా మునిగినా అందని సాయం
- నిబంధనల పేరుతో బాధితులకు మొండిచేయి

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలంలో వరద బాధితులకు నష్టపరిహారం అందలేదు. దీంతో తీవ్రంగా నష్టపోయిన బాధితులు ఆందోళన చెందుతున్నారు. మూడు రోజులపాటు వరద ముంపులో ఇళ్లు నీట మునిగి బాధితులు పునరావాస కేంద్రాల్లో ఉన్నా బాధితులను గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపటంలో అధికారులు నిబంధనల పేరుతో బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారని విమర్శలు వస్తున్నాయి. మండలంలో సుమారు 8 వేల కుటుంబాల వారు వరద ముంపు బాధితుల జాబితాలో నమోదు కాలేదు. మండలంలో ఏ ఒక్క ఇల్లూ 48 గంటల పాటు (రెండు రోజులు) నీట మునగలేదని అధికారులు నివేదిక ఇవ్వడంతో నష్టపరిహారం అందకపోవడంతో ఏటి పట్టు గ్రామాల ప్రజలు లబోదిబోమంటున్నారు. ఈనెల 1న భారీ వర్షాలతోపాటు కృష్ణానది, మునేరు వరద నీరు గ్రామాల్లోకి చేరి ఇళ్లను, పొలాలను ముంచివేసిన విషయం తెలిసిందే. మునేరులో 3 లక్షల క్యూస్కెలకుపైగా వరద నీరు ప్రవహించింది. కృష్ణానదికి ఎన్నడూ ఊహించని విధంగా 11.43 లక్షల క్యూస్కెల వరకు వరద నీరు ప్రవాహించింది. దీంతో మండలం పరిధిలోని ఏటి పట్టు గ్రామాలైన గనిఆత్కూరు, కొత్తపేట, చెవిటికల్లు, కునికినపాడు,

(మిగతా 2లో)

ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నివేదిక : తహశీల్దారు పి.జాహ్నవి

48 గంటలపాటు నీట మునిగిన ఇళ్లను మాత్రమే గుర్తించాలని వరదలపై ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల ప్రకారమే నివేదిక పంపామని మండల తహశీల్దారు పి.జాహ్నవి తెలిపారు. అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరోసారి బాధితుల పేర్లను పారదర్శకంగా నమోదు చేయాలని రెవెన్యూ, పంచాయతీ అధికారులను ఆదేశించామన్నారు. ఇళ్లు పూర్తిగా నీట మునిగిన బాధితుల పేర్లు నమోదు చేసి రెండు రోజుల్లో ప్రభుత్వానికి నివేదిక పంపుతామని చెప్పారు.

సచివాలయం వద్ద బాధితుల నిరసన

తమకు వరద నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఎటి పట్టు గ్రామాల ప్రజలు ఆందోళన బాట పట్టారు. కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన వరదబాధితులు శుక్రవారం ఆ గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే తమకు నష్టపరిహారం అందించాలని, లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని వరద బాధితులు హెచ్చరించారు.

కొత్తపేటలో సామాన్లతో సహా నీట మునిగిన ఇల్లు

చెవిటికల్లు సచివాలయం వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

చెవిటికల్లులో పునరావాస కేంద్రాలకు వెళుతున్న బాధితులు

విజయవాడలో ఆయుష్ ఆస్పత్రి వద్ద ధర్నా నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

ఎంఎల్ఎ కొలికపూడి వేధింపులను అరికట్టాలని
ఆయుష్ ఆస్పత్రి వద్ద టిడిపి శ్రేణుల ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ విజయవాడ ఆయుష్ ఆసుపత్రి ఎదుట శుక్రవారం టిడిపి కార్యకర్తలు ప్లకార్డులు, జెండాలు తీసుకుని ఆందోళనకు దిగారు. దీంతో ఆస్పత్రి వద్ద ఉద్రికత్త నెలకొంది. ఎంఎల్‌ఎ కొలికపూడి దౌర్జన్యాలను అరికట్టాలని తిరువూరుకు చెందిన టిడిపి కార్యకర్తలు డిమాండ్ చేశారు.

మచిలీపట్నం-రేపల్లే రైల్వే లైన్‌పై మంత్రితో ఎంపి బాలశౌరి భేటీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లా దివిసీమ ప్రాంత ప్రజల చిరకాల కోరికైన మచిలీపట్నం – రేపల్లె రైల్వేలైన్ నిర్మాణంపై ఆ శాఖ మంత్రి

అశ్వినీ వైష్ణవ్‌తో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి శుక్రవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఈ రైల్వే లైన్ నిర్మాణ ఆవశ్యకతను, ప్రాజెక్టుకు సంబంధించిన రూట్‌మ్యాప్ వివరాలను మంత్రికి అందజేశారు. ఈ లైనుకు సంబంధించి సర్వే పనులను త్వరగా పూర్తి చేసి డిపిఆర్ తయారీకి చొరవచూపాలని కోరారు. ఈ అంశంపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని ఎంపి తెలిపారు.

'దేవర' హాలు వద్ద ఉద్రిక్తత

- ఎన్‌టిఆర్, పవన్ అభిమానుల మధ్య ఘర్షణ
- పలువురికి గాయాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు (కృష్ణాజిల్లా) : స్థానిక రామకృష్ణ థియేటర్ వద్ద దేవర సినిమా విడుదల సందర్భంగా శుక్రవారం ఘర్షణ చోటుచేసుకుంది. బెనిఫిట్ షో చూడటానికి మచిలీపట్నం నుండి ఎన్టీఆర్ అభిమానులు రామకృష్ణ థియేటర్ వద్దకు వచ్చారు. కారులో దేవర సినిమా పాటలను భారీ సౌండ్ పెట్టి హడావుడి చేశారు. దీంతో కొంతమంది పవన్ కళ్యాణ్ అభిమానులు

ధ్వంసమైన కారు

ఆటోలో పవన్ కళ్యాణ్ పాటలు పెట్టారు. ఈ క్రమంలో ఇరుగ్రూపుల మధ్య మాటమాట పెరిగి ఘర్షణకు దారి తీసింది. కొందరికి గాయాలయ్యాయి. ఓ కారు ధ్వంసమైంది. సమాచారం తెలుసుకున్న గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు, ఎస్ఐ సత్యనారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

వరద సాయంపై దృష్టి పెట్టండి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి - విజయవాడ : రాజకీయ వివాదాలు మాని వరద బాధితుల సాయంపై దష్టి పెట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు టిడిపి కూటమి, వైసిపి పార్టీలకు హితవు పలికారు. వరద బాధితులు తమ పేర్లు నమోదు కాక, బ్యాంక్ అకౌంట్లు సరిగా లేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సహాయం విడుదల లోనూ లోపాలున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదులను పరిష్కరించే ఏర్పాటు చేయాలని, ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని సమీక్ష చేయాలి, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. బాధితులకు ఆర్థిక సహాయం పెంచాలని కోరారు. బుడమేరు వరద ప్రాంతాలైన అజిత్ సింగ్ నగర్, వడ్డెర కాలనీ, ఎల్బీఎస్ నగర్ తదితర ప్రాంతాలలో బాబురావు, సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ కార్యదర్శి బి రమణరావు

(మిగతా 2లో)

బాధితులతో మాట్లాడుతున్న సిహెచ్.బాబురావు

రూ.73 వేల కోట్లతో వార్షిక రుణ ప్రణాళిక : కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజల సంక్షేమం, ఆర్థిక ప్రగతి లక్ష్యంగా ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను విజయవంతం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అన్నారు. వార్షిక రుణ ప్రణాళిక (ఏసీపీ) కింద నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు కషి చేయాలని బ్యాంకర్లను కోరారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్లో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టర్ సజన అధ్యక్షతన 9వ జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశాలు జరిగాయి. సమావేశంలో తొలుత కలెక్టర్ సజన.. ఎల్‌డీవో పీఎం పూర్ణిమ, సమావేశ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, ఎల్‌డీఎం కె.ప్రియాంకతో కలిసి 2024–25 ఆర్థిక సంవత్సర బ్యాంకింగ్ వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024–25 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళిక కింద వ్యవసాయ రంగానికి రూ.13,400 కోట్లు, ఎంఎస్‌ఎంఈ రంగానికి రూ. 11,300 కోట్లు రుణ లక్ష్యాలను నిర్దేశించినట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్యరంగానికి

మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

రూ.27 వేల కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.46 వేల కోట్ల మేర లక్ష్యా లను పొందు పరిచినట్లు వివరించారు. ఇతర ప్రాధాన్య రంగానికి రూ. 2,300 కోట్లు ప్రతిపాదించినట్లు తెలిపారు. 2024–25 రుణ ప్రణాళిక లక్ష్యాల్లో ఈ ఏడాది జూన్ 30 వరకు పురోగతిని చూస్తే ప్రాధాన్య రంగంలో 37.81 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 50.47 శాతం, మొత్తం వార్షిక రుణ ప్రణాళికలో 45.79 శాతం మేర లక్ష్యాలను చేరుకున్నట్లు వివరించారు.

వరద బాధితుల నష్ట పరిహారాన్ని రుణం కింద జమచేయొద్దు

ఇటీవల ప్రభుత్వం వరద బాధితులకు అందించిన సొమ్మును లబ్ధిదారునికి అప్పటికే ఉన్న రుణం కింద ఎట్టిపరిస్థితుల్లోనూ జమచేయొద్దని జిల్లా కలెక్టర్ సజన బ్యాంకు అధికారులకు సూచించారు. ఒకవేళ ఆటో డెబిట్ ద్వారా అడ్జెస్ట్ జరిగి ఉంటే లబ్ధిదారున్ని స్వయంగా పిలిచి ఆర్థిక సహాయం మొత్తాన్ని నగదు రూపంలో నేరుగా చెల్లించాలని ఆదేశించారు. సమావేశంలో ఎల్‌డీవో పీఎం పూర్ణిమ, సమావేశ కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, ఎల్‌డీఎం కె.ప్రియాంక పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

పరిహారంపై పరిహాసం

మున్నలూరు, మోగులూరు, వేములపల్లి, శేరి అమరవరం, పెండ్యాల గ్రామాలు నీట మునిగాయి. ఈనెల 2వ తేదీ ఉదయం నుంచి 4వ తేదీ వరకు గ్రామాల్లో ఇళ్లన్నీ నీటి మునగటమే కాకుండా గృహాల్లో విలువైన సామాన్లు కూడా నీటి పాలయ్యాయి. బాధితులను అధికారులు పునావసరకేంద్రాలకు తరలించారు. వరదముంపు కారణంగా కొత్తపేటలో 665 కుటుంబాలు, చెవిటికల్లులో 922, గనిఆత్కూరులో 993, కునికినపాడులో 343, మున్నలూరులో 344, మోగులూరులో 1992, వేములపల్లి, శేరి అమరవరంలో 1157, పెండ్యాలలో 2273, కంచికచర్లలో 18, గొట్టుముక్కలో 5 కుటుంబాల వారి ఇళ్లు మొత్తం 8,700 ఇళ్లు నీటమునిగాయి. బాధిత కుటుంబాలకు వరదల అనంతరం రెవెన్యూ అధికారులు నిత్యావసర సరుకుల కూడా పంపిణీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈనెల 25వ తేదీన నీట మునిగిన ఇళ్లకు నష్టపరిహారం ప్రకటించి బాధితుల ఖాతాల్లో పరిహారం జమచేసింది. గ్రౌండ్ ఫ్లోరుకు రూ.25 వేలు, మొదటి ఆంతస్తుకు రూ.10 చొప్పున ఇచ్చింది. అయితే కంచికచర్ల మండల రెవెన్యూ అధికారులు వరదల్లో కేవలం 6 గంటల మాత్రమే ఇళ్లు నీట మునిగి ఉన్నాయని ప్రభుత్వానికి నివేదికలు పంపారు. దీంతో మండలంలో ముంపునకు గురైన గ్రామాల్లోని బాధిత కుటుంబాలకు పరిహారం రాలేదు. ఈ నేపథ్యంలో ధితులు కంటతడి పెడుతూ తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలని లబోదిబోమంటున్నారు.

వరద సాయంపై దృష్టి పెట్టండి

తదితరులు పర్యటించారు. బ్యాంకు అధికారులను కలిసి బ్యాంకులలో వస్తున్న సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బాబురావు, రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వ సహాయం పొందడం కోసం బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సహాయం సక్రమంగా అందక సచివాలయాలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ వేలాది మంది ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందన్నారు. ఎక్కడా సరైన సమాధానం దొరకక సతమతమవుతున్నారని తెలిపారు. పేర్లు నమోదు కాక కొందరు, నమోదైనా ఆర్థిక సహాయం విడుదల కాక మరి కొందరు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రూ.25 వేలు మంజూరు కావాల్సి ఉండగా, రూ.10 వేలు మాత్రమే మంజూరై మరికొందరు గందరగోళంలో ఉన్నారని తెలిపారు. వాహనాలకు రూ.3 వేలు మంజూరైనా కుటుంబానికి రావాల్సిన రూ.25 వేలు కొందరికి మంజూరు కాలేదని పేర్కొన్నారు. కొందరికి అర్హులుగా గుర్తించినట్లు మెసేజ్‌లు వచ్చినా, బ్యాంక్ అకౌంట్లలో సొమ్ము జమ కాలేదన్నారు. బ్యాంక్ అకౌంట్లలో డబ్బు పడినా ఆధార్ కార్డుతో లింక్ కాలేదని, అకౌంట్లు పనిచేయటం లేదని, వేలిముద్రలు పడటం లేదని... ఇలా పలు రకాల కారణాలతో సొమ్ము తీసుకునే అవకాశం లేకుండా పోతోందన్నారు. కొన్ని బ్యాంకులలో ప్రభుత్వ సహాయం మంజూరైనా, వివిధ రుణాలు, జరిమానాల కింద జమ చేసుకొని డబ్బు ఇవ్వటం లేదని తెలిపారు. ఈపర్యటనలో నాయకులు ప్రవీణ్, సిహెచ్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లారీ యజమానుల సమస్యలపై రవాణా ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : రవాణారంగ సమస్యలపై ఏపీ ట్రాన్స్ పోర్టు ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండేని లారీ యజమానుల సంఘ నాయకులు శుక్రవారం కలిశారు. ముఖ్యంగా కేంద్రప్రభుత్వ వాహన్ పోర్టల్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా, ప్రధాన కార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ, కార్యదర్శి రావి శరత్ బాబు రాష్ట్ర రవాణాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన వారిలో ఉన్నారు. దీనిపై కాంతిలాల్ దండే సానుకూలంగా స్పందించారు

మేలైన వ్యవసాయ పద్ధతులపై అవగాహనకు పొలంబడి

జిల్లా వ్యవసాయాధికారి నాగమణెమ్మ

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి నాగమణెమ్మ

ప్రజాశక్తి-విజయవాడ : నగరంలోని ఎపిఎజి అసోసియేషన్ హాలులో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యవసాయశాఖ డివిజన్, మండల స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యవసాయాధికారులు సాకా నాగమణెమ్మ, ఎన్ పద్మావతి మాట్లాడుతూ ఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమంపై డివిజన్, మండల స్థాయిలోని వ్యవసాయాధికారులు అవగాహన పెంచుకొని, తద్వారా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో మండలానికి ఒకటి చొప్పున జిల్లాలోని అన్ని మండలాల్లో ఇండి గ్యాప్ సర్టిఫికేషన్ నిమిత్తం, రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో అనుసంధానించి, మేలైన వ్యవసాయ పద్ధతుల పొలంబడికార్యక్రమాలను నిర్వహించాలనే లక్ష్యంగా శిక్షణా తరగతులు జరుగుతున్నాయన్నారు. కమిషనర్ ఆఫ్ అగ్రికల్చర్ వారి కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎన్‌సిహెచ్ బాలునాయక్ మాట్లాడుతూ...విత్తనం నుంచి విక్రయం వరకు సమగ్ర ఎరువల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ, సమగ్ర కలుపు యాజమాన్యం, సమగ్ర నీటి యాజమాన్యం వెరసి, సమగ్ర పంటల యాజమాన్యం, నిర్వహణ, మేలైన వ్యవసాయ పద్ధతుల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అంతేగాక సాంకేతికంగా సుశిక్షితులుగా చేసి, పర్యావరణ అనుకూల సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపి, అవసరమైన మేర మాత్రమే ఎరువులు, పురుగుమందులు వాడుతూ , సాగు ఖర్చు తగ్గించుకొని , అధిక పంట దిగుబడులు పొంది రైతులకు సాధికారిత కల్పించడమే ఈ ఇండి గ్యాప్ పొలంబడి కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పొలండి ఎడిఎ వెంకటేశ్వర్లు, రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల సర్టిఫికేషన్ అధారిటీ (ఎపిఎస్ఒపిసిఎ) సర్టిఫికేషన్ అధికారి ఎం ప్రతాపరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ , డిటిసి, డిఆర్‌సి టి మాధవిలత, జ్యోతిరమణి, ఉమ్మడి కృష్ణాజిల్లాలోని సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అదికారులు, జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయం అధికారులు పాల్గొన్నారు.

వదర బాధితుల పిల్లకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - విజయవాడ : న్యూ రాజరాజేశ్వరి పేట లోని కేర్ అండ్ షేర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బుడమేరు వరద బాధితుల పిల్లలకు హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

ఉచిత నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నార్త్ మండల ఎంఈఓ ఆదూరి వెంకటరత్నం, హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ మామిడి శ్రీనివాసరావు, పాఠశాల హెచ్ఎం మట్ట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సిపిఎం గ్రామ కార్యదర్శుల ఎన్నిక

ప్రజాశక్తి - యంత్రాంగం ఎన్‌టిఆర్ జిల్లాలోని పలు గ్రామాల్లో శుక్రవారం జరిగిన సిపిఎం మహాసభల్లో ఆయా గ్రామాలకు కార్యదర్శులను ఎనున్నారు. సిపిఎం అనిగండ్లపాడు గ్రామ కార్యదర్శిగా ఎర్రబోలు రామారావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్, మండల కార్యదర్శి వల్లభ దాస్ గురవయ్య పాల్గొన్నారు. అలాగే సిపిఎం విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా మోరంపూడి రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామ శాఖ కార్యదర్శిగా జజ్జువరపు వెంకటరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే షేర్ మహమ్మద్ పేట గ్రామ శాఖ కార్యదర్శిగా షేక్ గౌస్‌మియా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రామల్లో పార్టీ జగ్గయ్యపేట మండల పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి పాల్గొన్నారు.

SRK INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS
Approved by AICTE & Affiliated to JNTU Kakinada - ISO 9001:2015 Certified Institution
Enikepadu - Vijayawada - 521108. Ph: **2843839.** Email: srktech@gmail.com web: www.srkit.in

SPOT Admissions MBA, MCA, M.Tech(CSE), M.Tech (CSE-AIML), M.Tech (VLSI) & IMBA

Spot Admissions for **MBA, MCA, M.Tech(CSE), M.Tech (CSE-AIML), M.Tech (VLSI) & IMBA** vacancies will be filled in the following colleges on 30-09-2024 at 9.30 AM onwards as per guidelines issued by the convener.

SRK INSTITUTE OF TECHNOLOGY
AUTONOMOUS - Approved by AICTE, Affiliated to JNTU, Kakinada, E-mail: srktech@gmail.com

VIJAYA INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Approved by AICTE, Affiliated to JNTU, Kakinada, E-mail: vijayatechfw@gmail.com

The Interested candidates, not Joined any where may approach the Principals with all Original Certificate with Tuition fee. Admissions are made as per APSCHE Guidelines.

Sd/- **Secretary**

OFFICE OF THE EXECUTIVE ENGINEER
AP EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION KRISHNA, MACHILIPATNAM.

'E' Procurement Short Tender Notice

Short Tender Notice.No.03/DB/EE/APEWIDC/2024-25, Dated 27.09.2024.

Tenders are invited for Improvements and establishment Works of 2 Nos. **(Vide NIT. Nos. 11 to 12)** of APEWIDC., Division in Krishna District on e- procurement platform of Government of Andhra Pradesh. Further Details are can be viewed 'E' procurement market place i.e., **www.apeprocurement.gov.in.**

Bid Document Downloading Start Date from : 30.09.2024
Bid Document Downloading End Date : 15.10.2024 up to 3.00 PM.
Bid Submission Closing Date : 15.10.2024 up to 4.00 PM.
Bid Opening Date : 15.10.2024 @ 5.00 PM.

Sd/- Executive Engineer,
APEWIDC, Krishna, Machilipatnam.

ఒరిజినల్ పట్టా పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విస్సన్నపేట మండలం, విస్సన్నపేట గ్రామ కాపురస్తులు కంద్రాతి కవిత భర్త : పానుగంటి గిరిబాబు, కంద్రాతి పద్మ భర్త : గురవయ్యలకు చెందిన డాబా యింటి ఒరిజినల్ పట్టా పోయినది. దస్తావేజు నెం. 6474/2022, సర్వే నెం. 394-4 గల ఒరిజినల్ పట్టా విస్సన్నపేట సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా, మార్గమధ్యంలో ఒరిజినల్ పట్టా వున్న కవర్ పడిపోయినది. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలుపగలరు. **నెం. : 9949610089.**

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు,
హుజూర్‌నగర్, సూర్యాపేట జిల్లా : తెలంగాణా
ఓ.యస్.నెం. 119/2018

మధ్య :
ఓరుగంటి శ్రీనివాస్ ....వాది
మరియు
వంగా మోహన్‌రెడ్డి .... ప్రతివాది
టు :
వంగా మోహన్‌రెడ్డి, తండ్రి : కృష్ణారెడ్డి, వయస్సు : 40 సం॥లు, వృత్తి : వ్యాపారం, కేరాఫ్ వంశీకృష్ణా ఫార్‌బాయిల్డ్ రైస్‌మిల్, మైలవరం, క్రిష్ణాజిల్లా, (ఎన్‌టిఆర్ జిల్లా), ఆంధ్రప్రదేశ్.

ఇందుమూలంగా "టు" అడ్రస్‌లోని మీకు తెలియజేయునది ఏమనగా వాది అయిన ఓరుగంటి శ్రీనివాస్‌కు 2018 నాటికి రూ. 8,90,150/- ఇవ్వవలసియుండగా పై కోర్టు నందు దావా వేసియున్నారు. సదరు దావాలో కోర్టు నుండి ఎన్నిమార్లు "టు" అడ్రస్‌లోని మీకు సమన్లు పంపినను మీరు అడ్రస్‌లో లేరని వాపసు వస్తున్నందున సదరు కోర్టువారు తేది : 30-10-2024న ఉదయం 10-30 గం.లకు పై కోర్టునందు వాయిదావేసియున్నారు. ఈ రోజు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టునందు హాజరు కాగలరని, లేనిపక్షంలో మీ పరోక్షమున ఏకపక్ష నిర్ణయం చేసి వాదికి అనుకూలంగా ఆర్డరు ఇవ్వగలరని "టు" అడ్రస్‌లోని మీకు తెలియజేయనైనది.

కోర్టువారి అనుమతితో

కె.మాధవరెడ్డి,
వాది తరపు న్యాయవాది,
హుజూర్‌నగర్,
సెల్ నెం : 9866994590

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 69/2024 ఇన్ ఓ.యస్ నెం. 88/2021

బిట్వీన్:
కందిమళ్ళ శ్రీవాణి .... డి.హెచ్.ఆర్/వాది
మరియు
అత్తునూరు రాణి, వైఫ్ ఆఫ్ శ్రీనివాసరెడ్డి హిందువు, ప్రొపర్టీస్, వయస్సు 35 సం.లు నరసింహారావుపాలెం, చాట్రాయి మండలం, ఏలూరుజిల్లా...జెడిఆర్/ప్రతివాది

పై నెంబరు ఇ.పి.లో డిహెచ్‌ఆర్ / వాది, జెడిఆర్ / ప్రతివాదికు చెందిన ఆస్థిని జప్తు చేయించి వేలమునకు తీసుకు వచ్చియున్నారు. శ్రీ కోర్టు వారు పైన తెలియ పరచిన జెడిఆర్ / ప్రతివాదికు ఆర్డర్ 21 రూల్ 64 నోటీసు పేపర్ పబ్లికేషన్ ద్వారా ఇచ్చి ది. 4-11-2024 వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున జెడిఆర్/ప్రతివాది ది. 4-11-2024వ తేదీన వ్యక్తిగతంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ కోర్టులో హాజరుకాగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు పై నెంబరు ఇ.పి.ను జెడిఆర్/ప్రతివాది పరోక్షంగా తీర్మానించుదురు.

శ్రీకోర్టు వారు ఉత్తర్వులను అనుసరించి
తిరువూరు
ది.27 -9-2024

ఇట్లు
గడ్డం శ్రీనివాసరెడ్డి
అడ్వకేట్, విస్సన్నపేట,
యన్.టి.ఆర్ జిల్లా
సెల్. **9885270096**

పాస్‌పోర్టు పోయినది

ఉయ్యూరు మండలం, ఉయ్యూరు గ్రామ కాపురస్తులు దేవరపల్లి ఆనంద్ కుమార్ కుమార్తె దేవరపల్లి షైనీ నా యొక్క ఇండియన్ ఒరిజినల్ పాస్‌పోర్టును జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి ఉయ్యూరు వెళ్ళు మార్గ మధ్యము లో పోయినది. దారి మధ్యలో ఎంతవెతికినను విచారించినను కనపడలేదు. పాస్‌పోర్టు నెంబర్ :**L9272743** ఎవరికైనను నా పాస్ పోర్టు దొరికిన యెడల దిగువ చిరునామాకు తెలుపగలరు.

దేవరపల్లి షైనీ, 1-285/ఎ,
జెడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ రోడ్డు, ఉయ్యూరు.
సెల్ నెం : 9443345291

IN THE CHIEF SMALL CAUSES COURT
AT :: CHENNAI
M.C.O.P. No. 5128 OF 2023

Yamini and others ...Petitioners
-Versus-
Synapse Merchant Business Services, Represented by Mr. G. Subba Reddy and another ...Respondents

To:-
Synapse Merchant Business Services, Represented by Mr. G. Subba Reddy Door NO. 4-29/1A, Beside BSNL Telephone Exchange, Garikapadu, Jaggayyapeta, Krishna District, Andhra Pradesh - 521175 ... R1

Sir,

Please take notice that the Petitioners had filed for grant of compensation for the death caused of Mathankumar in a Motor Accident. The Honourable Court had ordered notice to you returnable by **15.10.2024.** Do appear on the said date at **10.30**.a.m. either in person or through an advocate to show cause why the execution shall not be allowed and deliver be ordered. On failure to appear the suit will be heard and decided exparte in your absence.

M.L.RAMESH
Petitioners

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి. నెం. 68/2024 ఇన్ ఓ.యస్ నెం. 87/2021

బిట్వీన్:
కందిమళ్ళ రామకృష్ణ .....డిహెచ్‌ఆర్ /వాది
మరియు
అత్తునూరు రాణి, వైఫ్ ఆఫ్ శ్రీనివాసరెడ్డి హిందువు, ప్రోపర్టీస్, వయస్సు 35 సం.లు నరసింహారావుపాలెం, చాట్రాయి మండలం, ఏలూరుజిల్లా...జెడిఆర్/ప్రతివాది

పై నెంబరు ఇ.పి.లో డిహెచ్‌ఆర్/వాది, జెడిఆర్/ప్రతివాదికు చెందిన ఆస్థిని జప్తు చేయించి వేలమునకు తీసుకువచ్చియున్నారు. శ్రీ కోర్టు వారు పైన తెలియ పరచిన జెడిఆర్/ప్రతివాదికు ఆర్డర్ 21 రూల్ 64 నోటీసు పేపర్ పబ్లికేషన్ ద్వారా ఇచ్చి ది. 4-11-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున జెడిఆర్/ప్రతివాది ది. 4-11-2024వ తేదీన వ్యక్తిగతంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ కోర్టులో హాజరుకాగలరు. లేనియెడల శ్రీ కోర్టు వారు పై నెంబరు ఇ.పి.ను జెడిఆర్/ప్రతివాది పరోక్షంగా తీర్మానించుదురు.

శ్రీకోర్టు వారు ఉత్తర్వులను అనుసరించి
తిరువూరు
ది.27-9-2024

ఇట్లు
గడ్డం శ్రీనివాసరెడ్డి
అడ్వకేట్, విస్సన్నపేట,
యన్.టి.ఆర్ జిల్లా
సెల్. **9885270096**

గృహ నిర్మాణాలు ముమ్మరం : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులతో అవగాహన సదస్సులు నిర్వహించి గహ నిర్మాణం పనులు ముమ్మరం చేయాలని డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నుండి గహ నిర్మాణం పై క్షేత్రాధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీ శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని లేఔట్లలోను, కమ్యూనిటీ హాళ్లలోనూ గహ నిర్మాణాల లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి పిఎంఎవై పట్టణ గ్రామీణ గృహ నిర్మాణంపై అవగాహన కల్పించాలన్నారు.స్థానిక శాసనసభ్యులు ప్రజాప్రతినిధుల సహకారంతో గహ నిర్మాణం పురోగతి సాధించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని గృహాలు వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరికి ఎలాంటి పరిస్థితిలోనైనా పూర్తి కావాలన్నారు. ప్రస్తుతం ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు మరల కొత్తగా వచ్చే ఇల్లు మంజూరు చేసే అవకాశం లేదని స్పష్టంగా తెలియజేయాలన్నారు. అలాగే ఇప్పటికే గహాలు మంజూరైన వారికి యూనిట్ విలువ పెంచుతారనే అపోహ పడవద్దని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు.ఏమైనా ఆర్థిక సహాయం అవసరం అయితే పొదుపు సంఘాల నుండి రుణాలు అందించేందుకు కషి చేస్తామని తెలియజేయాలన్నారు. గహ నిర్మాణానికి కావలసిన స్టీలు సిమెంటు ఇసుక తదితర సామాగ్రిని, కూలీలు మేస్త్రీలు సమకూరుస్తామని చెప్పాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో హౌసింగ్ ఈఈ వెంకట్రావు, డి ఈ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి గేట్లు బహూకరణ

ప్రజాశక్తి-గన్నవరం: బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానం గుడికి ప్రధాన గేట్లను రూ.1.40 లక్షలు ఖర్చు చేసి గ్రామానికి చెందిన కొల్లి రామ్మోహన్ రావు దంపతులు ఏర్పాటు చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు లంక సురేంద్రమోహన్ బెనర్జీ, గుండపనేని ఉమా వరప్రసాద్, లంక రవి శ్రీనివాస్, కోడే బోయిన బాబి పాల్గొన్నారు.

ఇరుగ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక రామకృష్ణ థియేటర్ వద్ద దేవర సినిమా విడుదల సందర్భంగా శుక్రవారం ఘర్షణ చోటుచేసుకుంది. బెనిఫిట్ షో చూడటానికి మచిలీపట్నం నుండి ఎన్టీఆర్ అభిమానులు రామకృష్ణ థియేటర్ వద్దకు చేరుకున్నారు. కార్లో దేవర సినిమా పాటలతో భారీ సౌండ్‌తో హడావుడి చేశారు. దీంతో కొంతమంది పవన్ కళ్యాణ్ అభిమానులు ఆటోలో పవన్ కళ్యాణ్ పాటలు పెట్టారు. ఈ క్రమంలో ఇరుగ్రూపుల మధ్య మాటమాట పెరిగి ఘర్షణకు దారితీసింది. కొందరికి గాయాలయ్యాయి. గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు, ఎస్సై సత్యనారాయణ సంఘటన స్థలానికి చేరుకుని కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు.

ట్యాబ్ ద్వారా విద్యాబోధనపై శిక్షణ

ప్రజాశక్తి-ఉయ్యూరు: వికలాంగ విద్యార్థులకు భవిత కేంద్రాల్లో బోధించే సహిత విద్య ఉపాధ్యాయులకు ట్యాబ్ల వినియోగం, యాప్ల ద్వారా బోధనపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. సమగ్ర శిక్ష రాష్ట్ర ఐఈడీ కోఆర్డినేటర్ అన్న పూర్ణ ఉపాధ్యాయుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ట్యాబ్, యాప్ ద్వారా బోధించడం వలన వారిలో మానసిక అభివద్ధి త్వరగా జరిగే అవకాశం ఉందన్నారు. యాప్ ద్వారా భోదన కూడా సులువుగా ఉంటుందని, భవిష్యత్తులో విద్యావిధానంలో బోధన అనేది డిజిటలై జేషన్ అవుతుందన్నారు. ఈపరిస్థితుల్లో ప్రతి ఉపాధ్యాయుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవలసిన అవసరం ఉందన్నారు. సమగ్ర శిక్ష జిల్లా ఏపీసీ కె. రాములు నాయక్, స్టేట్ అసిస్టెంట్ ఐఈడీ కో ఆర్డినేటర్ వనజ, జిల్లా ఐఈడి కోఆర్డినేటర్ ఎస్.రా ంబాబు, ఎంఈఓ సుధారాణి, నరసింహ, సునీల్, మహాలక్ష్మి నాయుడు, వీరయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడివాడ: లింగవరం గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.35.60 లక్షలతో 8 సిసి రోడ్లు, డిఎంఎఫ్ నిధులు రూ.10 లక్షలతో ఒక సీసీ రోడ్డు, ఎస్డిఆర్ఎఫ్ నిధులు రూ.5.60లక్షలతో సిసి రోడ్డు మొత్తం రూ.51.20లక్షల నిధులతో నిర్మించనున్న 10 సిసి రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము భూమి పూజ నిర్వహించి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధికి వివిధ శాఖల నుండి రూ.17.50 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. వమూడు నెలల్లో అభివద్ధి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, తాశీల్దార్ వి.రామకోటేశ్వరరావు, ఎండిఓ ఏవి రమణ పాల్గొన్నారు.

అవనిగడ్డలో నివాళులర్పిస్తున్న మండలి, ఆలపాటి

సేవల్లో మేటి మండలి వెంకట కృష్ణారావు

వర్థంతి కార్యక్రమాల్లో మండలి, ఆలపాటి

ప్రజాశక్తి-అవనిగడ్డ: రాజకీయాలను సేవగా మలిచిన గొప్ప మానవతావాది మండలి వెంకటకష్ణారావు అని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి గాంధీ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండ్రికి మించిన తనయుడిగా మండల వెంకట్రామయ్య కుమారుడు వెంకటకృష్ణారావు అని చిన్న వయసులోనే రాజకీయాల్లో రాణించారన్నారు. ఈ కార్యక్రమానికి మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షత వహించారు. తొలుత రాజీవ్ సెంటర్లోని వెంకట కృష్ణారావు విగ్రహానికి రాజేంద్రప్రసాద్, బుద్ధ ప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, యువ నాయకులు మండల వెంకట్రావు పూలదండలు వేసి నివాళులర్పించారు అనంతరం గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి గాంధీ క్షేత్రం కమిటీ లైన్స్ క్లబ్ ఆఫ్ కోడూరు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులను సన్మానించారు. 350 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ కోడూరు దివిసీమ అధ్యక్షులు పూతబోయిన సీతారత్నం, సాయిబాబు, మండలి సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి: రాష్ట్రంలోనే తొలిసారి బంజరు భూములు పేదలకు పంచిన నాయకుడు మండలి వెంకటకృష్ణారావు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం మోపిదేవిలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత మండలి వెంకటకృష్ణారావు వర్ధంతిని పురస్కరించుకొని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, యువజన గ్రామీణ వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. కేబీఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్, రెడ్ క్రాస్ మాజీ స్టేట్ కో-ఆర్డినేటర్ వంగల నారాయణరావు మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, మంత్రి మండలి వెంకటకృష్ణారావు అభివృద్ధి పనుల్లో కృష్ణార్జునులుగా పేరు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ టీఎస్ఎస్ బాలాజీ, యువనాయకులు మండలి వెంకట్రామ్, ట్రెజరర్ కొండపల్లి రాంబాలాజీ, కార్యదర్శి భవిరి శంకర్ నాథ్, జిల్లా కో ఆర్డినేటర్ శ్రవణం హరికృష్ణ, కొత్తగుండు రమేష్, గ్రామ పెద్దలు రావి పెద్ద బాబూరావు, సీడీసీ మాజీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, జడ్పీ మాజీ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకష్ణ, సర్పంచ్ నందిగం మేరీరాణి, ఉప సర్పంచ్ కోనేరు సుందర్ సింగ్, సీఐలు ఈశ్వరరావు, యువకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో మచిలీపట్నం పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వారు బ్లడ్ యూనిట్స్ సేకరించగా 40 మంది రక్తదానం చేశారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, గ్రామీణ యువజన వికాస్ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఘంటసాల ఎస్ఐ ప్రతాప్‌రెడ్డి రక్తదానం చేశారు.

కోడూరు: కోడూరులోని పశు వైద్యశాల ఆవరణలో మండలి వెంకటకృష్ణారావు వర్ధంతి సందర్భంగా మెగా పశు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మండలి బుద్ధ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కోడూరు ప్రధాన సెంటర్లో గల మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండే శ్రీనివాసరావు, ఉల్లి శేషగిరిరావు, ముద్దినేని చంద్రావు, బచ్చు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవిలో రక్తదాన శిబిరం



కోడూరులో...

కొనకళ్లకు అభినందనలు

ప్రజాశక్తి-గూడూరు: ఆర్టీసీ చైర్మన్‌గా నియమితులైన కొనకళ్ళ నారాయణరావు ని శుక్రవారం గూడూరు మండల టిడిపి నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి, మండల క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు, కట్ట మునీశ్వరరావు, ఎస్ఎ బేగ్, శయన సోమయ్య, పోతుల రాము, కాట్రగడ్డ సత్యనారాయణ, వాకా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం:** ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుని మచిలీపట్నంలోని స్వగహంలో గన్నవరం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది కలపాల వెంకటరమణ, గన్నవరం నియోజకవర్గ మాజీ ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు, గన్నవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావులు శుక్రవారం కలిశారు. కొనకళ్ల బ్రదర్స్‌ను సన్మానించారు. న్యాయవాదులు అమర్తల సోమేశ్వరరావు, ఆర్ ప్రకాశరావు, నల్లమోతు రమేష్, నిడమర్తి బుజ్జరావు, రాజులపాటి శ్రీనివాస్, గరిమెళ్ళ హరిబాబు ఇతర కార్యకర్తలు ఉన్నారు.

సిఎం సహాయ నిధికి విరాళం

ప్రజాశక్తి-ఉయ్యూరు: ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎంకె ఇంగ్లీషు మీడియం హైస్కూల్ లక్ష రూపాయల విరాళాన్ని విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌కు స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు శుక్రవారం అందచేశారు. రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదల వల్ల నష్టపోయిన వారికి సా యం అందించాలన్న లక్ష్యంతో స్కూల్ విద్యార్థులు సేకరించిన మొత్తం, ఉపాధ్యాయు లు, సిబ్బంది ఒకరోజు జీతంతో పాటు యాజమాన్యం సహాయం కలిపి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అలాగే తోట్లవల్లూరు మండలం లంక గ్రామాల్లో ఇటీవల వెయ్యిమంది వరద బాధితులకు ఆహారం, ఆప్సాకు స్కూల్ తరపున రూ. 50వేల విరా ళం అందచేసినట్లు తెలిపారు. టీడీపీ బీసీ సంఘ నాయకుడు రాజులపాటి ఫణికుమార్ పాల్గొన్నారు.

టిడిపి నాయకులు సుబ్బారావు మృతి

ప్రజాశక్తి-గన్నవరం: కోడూరుపాడు టిడిపి నాయకులు నూకల సుబ్బారావు (88) శుక్రవారం తెల్లవారుజామున మరణించారు. ఆయన భౌతికకాయాన్ని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, కోడూరుపాడు గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ ఆర్నేపల్లి సూరిబాబు, కోడూరుపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు కొండపల్లి వెంకటేశ్వరరావు, రంగన్నగూడెం గ్రామ టి.డి.పి. అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్ తదితరులు సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన కుమారుడు నూకల గోవిందుకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రభవానీ సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం కాకినాడ ఆర్‌జెడి ఆఫీస్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇటీవల ప్రభుత్వ మహిళా కళాశాలలో బాలికలను దూషించడం, సమస్యలు అడిగిన పిల్లల తల్లిదండ్రులపై పోలీస్‌స్టేషన్లో కేసు పెట్టడం, కళాశాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, అధ్యాపకులను ఇబ్బంది పెట్టడం వంటి సమస్యలు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దృష్టికి వెళ్లాయి. బాలికల తల్లిదండ్రులు కూడా ఆయనకు స్వయంగా ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వెంకట్రావు ఉన్నతాధికారులకు చెప్పారు. విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి రిపోర్టు పెట్టగా ఆర్‌జెడి కార్యాలయం ఆమెన్ సస్పెండ్ చేస్తున్నట్లుగా ఆదేశాలిచ్చింది.

ఎఇగా మురళీకృష్ణ

ప్రజాశక్తి-గన్నవరం: వీరవల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్ ఎఇగా మురళీకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

ఉత్సాహంగా దసరా సాంస్కృతిక సంబరాలు

నేడు ముగింపు కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న దసరా సాంస్కృతికోత్సవాలు అద్యంతం ఉల్లాసభరింగా జరుగుతున్నాయి. అభ్యుదయ దేశభక్తి గీతాలు, శాస్త్రీయ నృత్యాలు, లఘునాటికలు, పర్సనాలిటీ కాంటెస్ట్‌ల పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు పాల్గొనడంతో పాటు తమ ప్రతిభా పాటవాలను చూపిస్తు న్నారు. విద్యార్థులకు పండుగల విశిష్టతతో పాటు మన సంస్కృతి సంప్రదా యాలు సమాజంలో ఉన్న మూఢ నమ్మకాలను పారద్రోలి యువత చక్కని మార్గంలో పయనింపచేయాలనే ప్రదాన ఉద్దేశంలో నిర్వహిస్తున్న దసరా సాంస్కృతికోత్సవాలు ఉల్లాస భరితంగా జరుగుతున్నాయి. పాఠశాల స్థాయి విద్యార్థుల నుండి ఇంజనీరింగ్, లా కళాశాల విద్యార్థులు కూడా వివిధ అంశాలలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తు న్నారు. ముఖ్యంగా శుక్రవారం జరిగిన లఘునాటిక, స్పాట్ స్కిట్స్‌లో ప్రస్తుతం సమాజంలో ఉన్న పలు రుగ్మతలను ఏవిధంగా ఏదుర్కోవాలో తెలియ చేయడంతో పాటు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను చక్కని అభినయంతో విద్యార్థులు చేసి చూపిస్తున్నారు. డిబెట్, వక్తృత్వం, పర్సనాలిటీ కాంటెస్ట్, మైమ్ మోనోలాగ్ అంశాలలో పోటీలు జరిగాయి.

ఆకట్టుకున్న వనితా వైభవం....

రెండో రోజు శుక్రవారం జరిగిన కార్యక్రమాల్లో కావూరి సత్యవతి బృందంచే నిర్వహించిన వనితా వైభవం సాహిత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనూష్యానాయుడు నాట్య తరంగణి కూచిపూడి వారిచే డ్యాన్సులు మైమరపించాయి. మదర్ థెరిస్సా నర్సింగ్ కళాశాల విద్యార్థినులచే ఒనం కళారూపం విశేషంగా ఆకట్టుకుంది.

నేడు ముగింపు...

మూడు రోజుల నుండి జరుగుతున్న దసరా సాంస్కృకోత్సవాలు శనివారం ముగియనున్నాయి. పోటీలు మొగల్‌రాజపురంలోని సిద్దార్థ ఆడిటోరియంలో జరుగనున్నాయి. శనివారం ఉదయం 10 గంటలకు సిద్ధార్థ అకాడమిలో కోలాటం, ప్లాష్‌మాబ్, వీధి నాటకం పోటీలు ఉంటాయి. సాయంత్రం 4 గంటలకు జరిగే ముగింపు కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ నుండిగుమ్మడి సంధ్యారాణి, శాసన సభ్యులు గద్దె రామమోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులు

ఆకట్టుకున్న నృత్యం

అన్నదానం ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

పండుగలు ప్రజల ఐక్యతకు ప్రతీకలు

50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 50వ డివిజన్ మహంతీపురం శ్రీ పార్వతీ పుత్ర సేవా సమితి అధ్వర్యంలో రాఘవ రెడ్డి రోడ్డులో వినాయక చవితి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. కార్పొరేటర్ బోయి సత్యబాబు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల నుండి వినాయక చవితి సందర్భంగా అన్నదానం నిర్వహించడం ద్వారా ఈ ప్రాంత ప్రజల మధ్య కుల, మతాలకు అతీతంగా ఐక్యమత్యంతో నిర్వహించడం ఆనందదాయకమన్నారు.

విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విద్యార్థులు వ్యాపార రంగంలో రాణించాలంటే అందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందిం చుకోవాలని ఎపెక్స్ సెల్యూషన్స్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.నరేంద్ర కుమార్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ పీజీ కళాశాల మేనేజ్ మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో మీట్‌ది సిఇఒ కార్యక్రమంలో భాగంగా నరేంద్ర కుమార్‌తో ముఖాముఖి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో రాణించాలంటే చదువుతో పాటు ఎంచుకున్న రంగాలకు సంబంధించి నైపుణ్యాలను సైతం కలిగి ఉండాలన్నారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో రాణించాలంటే సహనం ఎంతో అవస రమని పేర్కొన్నారు. కొత్త వ్యాపా రాలు ప్రారంభిం చేటప్పుడు విజయాలు చాలా తక్కు వగా ఉంటాయన్నారు. అయితే వాటిపై జ్ఞానాన్ని కలిగి ఉంటే విజయాలు వరిస్తాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు మేనేజమెంట్ రంగంలో ఉపాధి అవకాశాలను కల్పించే వ్యాపార, వాణిజ్య రంగాల్లో రాణించే దిశగా తీర్చిదిద్దుతున్నామన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, పీజీ డైరెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేష్, విభాగాధిపతి రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరేంద్రకుమార్

బృందావన్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 45వ డివిజన్ బందావన్ కాలనీకి కరెంట్ ఆఫీస్ రోడ్డుకు అనుసంధానంగా రూ.19.7 లక్షల వ్యయంతో సిసి రోడ్డును నిర్మించనున్నట్లు 45వ డివిజన్ టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ చెప్పారు. శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ డివిజన్ సమగ్ర అభివద్ధి లక్ష్యంగా కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, ఎన్‌డిఎ కూటమి నాయకులు కషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ బుచ్చిబాబు, స్థానిక నాయకులు వెంకటయ్య, అబ్రహం, శివ, కాంట్రాక్టర్ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల బండి అందజేత

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 48వ డివిజన్ మైనారిటీ మహిళ షేక్ అబీదాకు కూరగాయల బండిని తెలుగు యువత నాయకులు ఎన్టీఆర్ జిల్లా సెక్రెటరీ పైలా సతీష్, పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్‌ల ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. శుక్రవారం చిట్టినగర్ శ్రీ నగరాల శ్రీ మహాలక్ష్మీ దేవస్థానం వద్ద టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంఎస్.బేగ్ చేతుల మీదుగా ఈ బండిని అందచేశారు. ఈ సందర్భంగా ఎంఎస్.బేగ్ మాట్లాడుతూ సామాజిక సేవ చేయడంలో ముందుంటున్న పైలా సతీష్, తమ్మినశేఖర్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సారిపల్లి రాధాకృష్ణ, బెవర సాయి సుధాకర్, పేరాబత్తుల రమణ, గూడేల శ్రీను, మొబీన్ తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛతా హి సేవ'లో ప్రజలు భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి - విజయవాడ : నగర అందాలను మరింత పెంచేందుకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నగరంలోని ముఖ్యమైన ప్రదేశాలలో వాల్ పెయింటింగ్స్‌ను వేస్తున్నట్లు ఎలెల్ఎ గద్దె రామమోహన్‌రావు తెలిపారు. శుక్రవారం తూర్పు నియోజకవర్గంలోని కామినేని నగర్, డొంక రోడ్‌లోని గోడలపైన అందమైన పెయింటింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఎల్ఎ గద్దె గోడల పైన అందమైన పెయింటింగ్‌లను తాను స్వయంగా వేసి స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్పొరేటర్ ముమ్మినేని ప్రసాద్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ గద్దె

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం హనుమంతుపాలెం గ్రామానికి చెందిన కౌలు రైతు మేడ వెంకటరవి మృతదేహాన్ని నందిగామ మార్చురీ వద్ద ఎంఎల్ఎ సౌమ్య సందర్శించారు. వెంకట రవి మృతికి తీవ్ర సంతాపం తెలిపారు. రవి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కౌలు రైతు వెంకట రవి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.

29న ఎ2ఎ అమరావతి రన్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంగా ఉండాలని, నడక వల్ల మంచి ఆరోగ్యంతో పాటు, నడక అలవాటు చేసుకోవాలని, వీ వైబ్స్, సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న ఎ2ఎ అమరావతి రన్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వి వైబ్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఫౌండర్ రాగ వీణ అన్నారు. ఈ నెల 29వ తేదీన మంగళగిరి ఎన్‌ఆర్ఐ సర్కిల్ వద్ద నిర్వహించనున్న ఎ2ఎ అమరావతి రన్ టీ షర్ట్, మెడల్స్ ఆవిష్కరణ కార్యక్రమం ఎం.జీ.రోడ్డులోని జీఆర్‌టీ హోటల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాప్ డిప్యూటీ డైరెక్టర్, ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసరు ఎస్.వి.రమణ, ట్రాఫిక్ సిఐ సూర్య భాస్కర్, టి షర్ట్ ఆవిష్కరించారు. అనంతరం రాగ వీణ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం తొలిసారిగా వీ వైబ్స్ అధ్వర్యంలో అమరావతి రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో 3కి లోమీటర్లు, 5 కిలోమీటర్లు 10 కిలో మీటర్లు పరుగు ఉంటుందని అన్నారు. ఈ రన్‌లో విజేతలకు 2.40 లక్షల నగదు బహుమతి ఉంటుందని అన్నారు. ఈ రన్‌లో పాల్గొన్న వారందరికీ టీ షర్ట్, మెడల్, సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో రిజిస్ట్రేషన్ కౌంటర్ శనివారం సాయంత్రం వరకు ఉంటుందని అన్నారు. శాప్ డిప్యూటీ డైరెక్టర్ ఎస్.వి.రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ జి.శ్రీనివాస్, ఆర్గనైజర్ ఉదయ్, నిర్వహణా కమిటీ సభ్యులు దుర్గా, లావణ్య పాల్గొన్నారు.

అమరావతి రన్ టి షర్ట్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

దుర్గమ్మను దర్శించుకున్న కర్ణాటక మంత్రి ఈశ్వర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం కర్ణాటక అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ శుక్రవారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, అమ్మవారి చిత్రపటం అందజేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కెవి కాలనీ ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా ఈ నెల 28వ తేదీ శనివారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు (2 గంటల) పాటు భవానీపురంలోని హెచ్ఐజీ, ఎల్ఐసి ఆఫీస్, రిలయన్స్ ఫ్రెష్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్ పి. రవీంద్ర బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

నెమలి మీదగా హైదరాబాద్‌కు బస్సు సర్వీసు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు నుండి గంపలగూడెం నెమలి మీదుగా హైదరాబాద్‌కు కొత్త బస్ సర్వీసును ఈనెల 29 నుంచి ప్రారంభించినట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ వేణు తెలిపారు. తిరువూరు నుంచి ప్రతిరోజు రాత్రి 8:45 గంటలకు బయలుదేరి గంపలగూడెం, పెనుగొలను, నెమలి, పినపాక, వైరా, ఖమ్మం, సూర్యాపేట మీదగా హైదరాబాదులోని మియాపూర్‌కు ఉదయం 5:15 గంటలకు చేరుతుందని తెలిపారు. 3828 సర్వీస్ నెంబర్‌కు ఆన్‌లైన్లో అడ్వాన్స్‌డ్ టికెట్ రిజర్వేషన్ చేయించుకోవచ్చని సూచించారు. తిరుగు ప్రయాణంలో 3829 సర్వీసు నెంబర్‌తో హైదరాబాదు మియాపూర్‌లో రాత్రి 9:30 గంటలకు బయలుదేరి ఉదయం 6 గంటలు తిరువూరు చేరుతుందని తెలిపారు. ఇటీవల డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణికుల కోరిక మేరకు బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు డిఎం తెలిపారు.

సంచార బండి... విజ్ఞానం నిండి

సంచార ప్రదర్శనకు విశేష స్పందన

ప్రజాశకి-పెదన: రీజనల్ సైన్స్ సెంటర్ తిరుపతి, సెల్యూలర్ సెంటర్ మైక్రో బయాలజీ, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంచార బండి విజ్ఞానాన్ని నింపుకుని శుక్రవారం పెడనకు వచ్చింది. ఈ సంచార ప్రదర్శనను అటు ఉపాధ్యాయులు, ఇటు విద్యార్థులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. పట్టణ పరిధిలోని బ్రహ్మపురంలో ఉన్న జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సునీల్ మిత్ర ఆధ్వర్యంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ప్రదర్శనను పట్టణ పరిధిలోని పలు పాఠశాలల నుంచి దాదాపు 900 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు తిలకించారు. ఈ ప్రదర్శనలో జన్యుపరమైన లక్షణాలు, వాటి వల్ల కలిగే లోపాలు, కవల పిల్లలుగా ఎలా పుడతారు, మానవ జాతికి నాలుగు తరాల వరకు ఎలా పోలికలు కలిగి ఉంటాయో వివరిస్తున్నారు. తమకు తెలియని ఎన్నో విషయాలు ఈ విజ్ఞాన ప్రదర్శన ద్వారా తెలుసుకోవడం జరిగిందని విద్యార్థులు చెబుతున్నారు. మనుషులలో జన్యు పరమైన లోపాలు ఎందుకు వస్తాయి.. అవి రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..అలాగే పిల్లల్లో రక్త హీనత ఎందుకు వస్తుంది.. నివారణ చర్యలు ఇలా అనేక ఉపయోగ కరమైన విషయాలు విజ్ఞాన ప్రదర్శనలో ఏర్పాటు చేయడంతో విద్యార్థులు ఎంతో ఆసక్తితో తిలకించారు. విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే ఈ సంచార విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

మైక్రోబయాలజీపై అవగాహన అవసరం

జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సునీల్ మిత్ర

బాల్యం నుంచే బాలబాలికలకు మైక్రోబయోల్లైజీపై అవగాహన కల్పించడం వలన ఎన్నో విషయాలు తెలుసుకుంటారు. జన్యు మార్పిడి రక్త కణాలు వాటి వల్ల కలిగే ఉపయోగాలు ఇతర విషయాలను ఈ ప్రదర్శనలో వివరిస్తున్నారు. కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లోనే ఇప్పడి వరకు ఐదు వేల మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు ఈ ప్రదర్శనను సందర్శించి జ్ఞానాన్ని సంపాదించారు.

పిల్లలు ఎంతో జ్ఞానాన్ని సంపాదిస్తున్నారు

ఇన్‌ఛార్జి హెచ్ఎం తీర్థవతి

వచ్చే తరానికి ఎలాంటి లోపల లేకుండా ఆరోగ్యంగా పిల్లలు జన్మించాలో బాల్యం దశనుంచే అవగాహన కల్పించడం వల్ల విద్యార్థి, విద్యార్థినిలు జ్ఞానాన్ని సంపాదించుకుంటున్నారు. పిన్న వయసులోనే బాల్య వివాహాలు చేసుకుంటే వచ్చే అనార్థాల గురించి కూడా తెలుసుకోవడం విద్యార్థులకు అవసరం. రెండు రోజుల పాటు ఈ పాఠశాలలో పట్టణ, రూరల్ ప్రాంతాల నుంచి వేలాది మంది విద్యార్థులు ప్రదర్శనను తిలకిస్తున్నారు.

ఇది మంచి పరిణామం

కె.పి.ఉమామహేశ్వరరావు, బయోలాజికల్ ఉపాధ్యాయులు

విద్యార్థినిలకు గర్భ దశ నుంచే శిశువుకు సంక్రమించే వ్యాధులు, జన్యుపరమైన లక్షణాలపై అవగాహన కల్పించడం చాలా మంచిది. క్రోమోజోములు వల్ల ఎలాంటి మార్పులు వస్తాయి. ఆడ, మగ శిశువులకు ఎలాంటి లక్షణాలు కలిగి ఉంటారు. అన్నది వీటి ద్వారా చూపించారు. జన్యు పరమైన లక్షణాల లోపం వలన పిల్లలు ఎలా పుడతారు ఎలాంటి అవశేష అవయవాలు కలుగుతాయి అని విద్యార్థులు తెలుసుకుంటున్నారు.

ప్రదర్శన ఆలోచింపజేసింది

వై.జాను శ్రీ, 9వ తరగతి జెడ్‌పిహెచ్ స్కూల్ బ్రహ్మపురం

బాల్యం దశ నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. అంతేకాకుండా కుటుంబంలోని నాలుగు తల తరాల మేనత్త, మేనమామ, తాత, నాన్న లాంటి వారి వలన జన్యుపరమైన లక్షణాలు ఎలా కలుగుతాయో తెలుసుకున్నాను. డిజిటల్, డిఎన్ఏ జ్ఞానాన్ని పెంపొందించుకోవడం ఇది ఒక అవకాశం.

కళ్లకు కట్టినట్లు చూపారు

జాహ్నవి, 9వ తరగతి జెడ్‌పిహెచ్ స్కూల్ బ్రహ్మపురం

క్రోమోజోములు అంటే ఏమిటి, జన్యుపరమైన లక్షణాల వల్ల కలిగే వ్యాధుల గురించి కళ్లకు కట్టినట్లే చూపించారు. వంశపారంపర్యగా వచ్చే లోపాల వలన రక్తహీనత అధిగమించుకోవచ్చు. అంతేకాకుండా వీటి వలన పోటీ పరీక్షల్లో మంచి మార్కులు సంపాదించుకోవచ్చు.

వేణుగోపాలస్వామి దేవస్థానం ఇఒగా గోపాలరావు

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక కాకర్ల వీధిలో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం నూతన ఈవోగా కె.వి.గోపాల్‌రావు శుక్రవారం బాధ్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ ఈఓ యార్లగడ్డ వాసు గోపాలరావుకు పూర్తి బాధ్యత అప్పగించారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి : గొల్లు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడుగా గొల్లు కృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పట్టాభి భవనంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడబ్ల్యుసి

సభ్యులు గిడుగు రుద్రరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా గొల్లు కృష్ణ మాట్లాడుతూ అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాలు, వార్డులు డివిజన్లలో కమిటీలు వేస్తామన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అధిష్టానం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ధనేకుల మురళీమోహన్రావు, వింత సంజీవరెడ్డి, మొవ్వ మోహన్‌రావు, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వి గురునాథం, మచిలీపట్నం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ మతీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాల తరలింపునకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలోని వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్) తరలింపుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా పంచాయతీ అధికారిణి జె అరుణ, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజుతో సమావేశమై ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్) తరలింపుపై చర్చించారు. స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాలు, పట్టణాలలోని గహాలు, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ షాపులు, ఎలక్ట్రికల్ వస్తువుల అమ్మకపు షాపుల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించాలని ఇటీవల మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ఇతర అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ నేపథ్యంలో జిల్లాలో ఇప్పటివరకు సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాల వివరాలపై కలెక్టర్ అధికారులను ఆరా తీశారు.జిల్లాలో మొత్తం 497 గ్రామపంచాయతీలతో పాటు పట్టణ స్థానిక సంస్థలు మచిలీపట్నం, పెడన, గుడివాడ, ఉయ్యూరు, తాడిగడప మున్సిపాలిటీల నుంచి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరిస్తూ ఉన్నామని, ఇప్పటివరకు దాదాపు 1.5 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించినట్లు జిల్లా పంచాయతీ అధికాణి కలెక్టర్కు వివరించారు.సేకరించిన మొత్తాన్ని మండలంలోని పోతేపల్లి వద్ద నిల్వ చేయాలని, అక్కడనుంచి రీసైక్లింగ్ కోసం సంబంధిత పరిశ్రమకు పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ఇకనుండి నిరంతరంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించేందుకు వీలుగా మేజర్ పంచాయితీల్లో కియోస్క్ లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

డిగ్రీ కళాశాలలో పర్యాటక దినోత్సవం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగాధిపతి డాక్టర్ డి.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉమారాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దివిసీమ ప్రాంతం పర్యాటక రంగానికి అనువైన ప్రదేశమన్నారు. పర్యాటకంగా అభివృద్ధి చెందితే పలు ప్రయోజనాలు ఈ ప్రాంత వాసులకు చేకూరతాయని తెలిపారు. పర్యాటక రంగం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై వీరకుమారి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 సంవత్సరానికి సంబంధించి 16వ ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సిసి సెలెక్షన్స్ నిర్వహించారు కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులను ఎన్‌సీసీకి ఎంపిక చేసే ప్రక్రియను కల్నల్ సెన్సార్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఓఎల్‌టి డాక్టర్ సిహెచ్ నాగరాజు, హవల్దార్ రాజాసింగ్, సుబేదార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్వర్ణాంధ్రప్రదేశ్ 2024 కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు మండల స్థాయి వక్తృత్వ, డిబేట్ పోటీలను ఎంఈఓలో జగన్మోహనరావు, గోపాలరావు శుక్రవారం నిర్వహించారు. పోటీలకు ఉపాధ్యాయులు రాధా రుక్మిణి, అరుణ, రమేష్ రాజు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి వారిని అభినందించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను జిల్లా స్థాయి స్వర్ణాంధ్రప్రదేశ్ పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు.

14 మందికి సిఎం సహాయనిధి

ప్రజాశక్తి-పెదపారుపూడి: పామర్రు నియోజకవర్గంలో 14 మందికి రూ.11.56 లోల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మోపరు అధ్యక్షుడు ఉజ్జినేని అనిల్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోపర్రు గ్రామానికి చెందిన గుడ్డేటి విజయ్ కుమారి, వెంట్రప్రగడ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌లకు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చేతులు మీదుగా చెక్కు అందించినట్లు పేర్కొన్నారు.

29న సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉంగుటూరు: వరదల వల్ల పంట నష్టపోయిన రైతులను, కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ నెల 29న ఆదివారం బాపులపాడు మండల హనుమాన్ జంక్షన్‌లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు తోట సాంబశివరావు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మల్లవల్లి ,బండారు గూడెం, సింగన గూడెం , కొత్తపల్లి గ్రామాలలో మినుము, కూరగాయల పంటలు వేసిన 648 మంది రైతులకు సంబంధించిన 390 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లిందని అధికారులు నిర్ధారించారన్నారు. ప్రభుత్వం ఎకరానికి ప్రకటించిన పరిహారం రూ.4 వేలు రైతు నష్టాన్ని భర్తీ చేయలేవన్నారు. ప్రతి ఎకరానికి 25 వేల వరకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శోభిల చలం, కోరం రవి, చింతా రాఘవయ్య, బేత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ రాట ప్రారంభం

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక శ్రీరామ్‌పురంలోని సత్యం రైస్ మిల్లు సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ బాల కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద శుక్రవారం ఉత్సవ రాటను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, యర్రపోతు అర్జున్, దావులూరి సురేంద్రబాబులు దేవి శరన్నవరాత్రులు ఉత్సవ రాటను ప్రారంభించారు. రాట పూజా కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గానుగుల కిషోర్‌బాబు, పద్మజారాణి దంపతులచే పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు యలమర్తి కోటేశ్వరరావు, ఉత్సవ కమిటి సభ్యులు మచ్చ పద్మనీలి జయలక్ష్మి, చంద్రావతి పాల్గొన్నారు.

మానవహారం

ప్రజాశక్తి - మైలవరం : స్వచ్ఛత సేవలో భాగంగా స్థానిక డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు శుక్రవారం మానవహారం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఎలాంటి వ్యాధులు రావని కాబట్టి ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి.రంగారావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి పని కుమార్, యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ మన్నె స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగమం వద్ద 'స్వచ్ఛతా హి సేవ'

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం ఘాట్ వద్ద కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం విజయవాడ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పవిత్ర సంగమం వద్ద శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా పవిత్ర సంగమం ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్ రమ్య కీర్తన మాట్లాడుతూ పరిశుభ్రత ఇంటి నుండే ప్రారంభం అవ్వాలని, ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం ప్రారంభిస్తే క్రమంగా తమ చుట్టూ ఉన్న పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచు కుంటారని అన్నారు. విద్యార్థులందరినీ మై భారత్ పోర్టల్‌లో భాగస్వామ్యం చేస్తూ రిజిస్టర్ చేశామని తద్వారా విద్యార్థులతో రోజువారి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం పవిత్ర సంగమం వద్ద వాటర్ బాడీస్‌కు సంబంధించి ఈ కార్యక్రమం తల పెట్టినట్లు తెలిపారు. ఈ పరిసరాలలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించామని ఈ కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్లాస్టిక్ నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ భీమాల వినోద్ కుమార్, లక్కిరెడ్డి బాలిరెడ్డి, నిమ్రా ఇంజనీరింగ్ కాలేజ్‌ల ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు యువ కేంద్రం వాలంటీర్లు కాలేజీ విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న కాలనీ పరిశీలన

సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లిలోని జగనన్న కాలనీని మున్సిపల్ కమిషనర్ రమ్యకీర్తన శుక్రవారం పరిశీలించారు. రెండు రోజుల క్రితం కొండపల్లి జగనన్న కాలనీ వాసులు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కమీషనర్ రమ్య కీర్తనకు వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో ఎంఎల్‌ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచన మేరకు కమిషనర్ రమ్య కీర్తన కొండపల్లి జగనన్న కాలనీ పరిశీలించి స్థానికుల సమస్యలడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వీధిలైట్లు ఏర్పాటు చేస్తున్నామని, రోడ్లకు ఎస్టిమేషన్ వేసిన తర్వాత గ్రావెల్‌తో రోడ్లు వేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తాగునీటి సదుపాయం కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎంపి సాయి గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితుల ఆందోళన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇటీవల సంభవించిన వరద ముంపు ప్రాంతాల్లో నష్టపరిహారం అంచనా వేయడంలో అధికారులు నిర్లక్ష్యంతో తీవ్రంగా నష్టపోయామని ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రాంతాల్లోని వరద బాధితులు ఇబ్రహీం పట్నం తహశీ ల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసనకు దిగారు. ఈలప్రోలు జగనన్న కాలనీ వద్ద బుడమేరు ముంపుకు గురైనప్పటికీ, అధికారులు ఎలాంటి నష్టం జరగనట్లు చూపించడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వం కోల్పోయామని అయినా కూడా ఒక రూపాయి నష్ట పరిహారం ప్రభుత్వం నుండి తమకు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో బిజెపి మండల అధ్యక్షులు పయ్యావుల రాము, బాధితులున్నారు. మరోసారి దరఖాస్తు చేసుకో వాలని ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి న్యాయం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని బాధితులతో తహశీల్దార్ చెప్పారు.

జూదగాళ్లు అరెస్టు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని మల్లెల గ్రామంలో పేకాట ఆడుతున్న జూదగాళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ సత్య నారాయణ తెలిపారు. వారికి అందిన సమాచారం మేరకు గురువారం రాత్రి సిబ్బందితో మల్లెల వెళ్లి పేకాట శిబిరం దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారినుండి రూ.7,140 స్వాధీన పరుచుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

30న కార్మికుల సమస్యలపై ధర్నా

జగ్గయ్యపేట

ఇబ్రహీంపట్నం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కార్మికులకు రెగ్యులరైజేషన్, కనీసవేతనాలు, చట్టాల అమలు కోసం సెప్టెంబర్ 30న విజయవాడలో జరిగే ధర్నాలో పాల్గొనాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం.సోమేశ్వర రావు పిలుపునిచ్చారు. పట్టణ సమీపంలోని ఆటోనగర్లో కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం 'డిమాండ్స్ డే' ను జరపాలని పిలుపునిచ్చిందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు కనీసవేతనాలు, పనిగంటలు, సెలవులు, ఎలాంటి సంక్షేమ సౌకర్యాలు అమలుకు నోచుకోకుండా యంత్రాల్లా పనిచేస్తున్నారని అన్నారు. కాంట్రాక్టర్లు మాత్రం శ్రమదోపిడీ చేస్తూ అత్యధిక లాభాలు గడిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాధినేతలు లేబర్ డిపార్ట్‌మెంట్‌ను 'యాజమాన్య డిపార్ట్‌మెంట్'గా మార్చేశారని అన్నారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికులు, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సిఐటియు మండల నాయకులు కోట. రవి, రావేళ్ల. శేషు, కార్మికులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** కాంట్రాక్ట్ కార్మికుల కనీస వేతనం – పర్మినెంట్ కై దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 30 న కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కొండపల్లి పారిశ్రామిక వాడలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం.మహేష్ మాట్లాడారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల ఆందోళన

నందిగామ డివైఇఒ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు

ప్రజాశక్తి - నందిగామ : పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, శానిటేషన్ వర్కర్లు, వాచ్‌మెన్‌లను రాజకీయ కారణాలతో తొలగించొద్దని, ప్రస్తుతం పనిచేస్తున్న వారిని యథాతథంగా కొనసాగించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో నందిగామ డివైఇఒ కార్యాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులు నాయకులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు గత 23 సంవత్సరాలుగా ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్‌లో విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారాన్ని వండిపెడుతున్నారని, వీరంతా బడుగు, బలహీన వర్గాలకు చెందిన మహిళలేనన్నారు. ప్రభుత్వం నుండి బిల్లులు సకాలంలో రాకపోయినా అప్పులు తెచ్చి ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతూ వంట చేసి పెడుతున్నారని తెలిపారు. అనేక సంవత్సరాలుగా దీనినే నమ్ముకుని జీవిస్తున్నారని, అయితే నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో ప్రస్తుతం పనిచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను, శానిటేషన్ పర్కర్లను, వాచ్‌మెన్‌లను పని నుండి బలవంతంగా తొలగించటం హేయమైన చర్య అన్నారు. ఇదే పద్ధతి కొనసాగితే కార్మికులందరినీ ఐక్యం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు కూడా సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, మధ్యాహ్నం భోజన కార్మికులు వేల్పుల ఏసోబు, కళావతి, సత్యవతి, పుల్లయ్య,శ్యామ్ కార్మికులు పాల్గొన్నారు.

పత్తి, మిరప పంటల పరిశీలన

ప్రజాశక్తి - వత్సవాయి : సమగ్ర సస్యరక్షణ పత్తి, మిరప పంటలో శిక్షణ కార్యక్రమం రెండో రోజు నిర్వహించారు. గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం, విజయవాడ, జగ్గయ్యపేట శాఖల ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణలో భాగంగా శుక్రవారం పత్తి, మిరప పంటలను పరిశీలించి, పత్తిలో పురుగులు, తెగుళ్ళ, మిత్రపురుగులు ప్రత్యక్ష్యంగా చూపించి వాటిని ఎలా గుర్తించవచ్చో తెలిపారు. పత్తిలో ప్రస్తుత దశలో రసంపీల్చు పురుగు గమనించారు. రసంపీల్చు పురుగుల అదుపునకు వృక్ష సంబంధమైన వేపనూనె సిఫారస్ చేశారు. గులాబీ రంగు పురుగు ఉనికిని గమనించేందుకు లింగాకర్షణ బుట్టలు, తెల్లదోమ, తామర పురుగుల ఉనికి, ఉధృతిని తెలుసుకునేందుకు పసుపు, నీలిరంగు జిగురు అట్టలు ఏర్పాటు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం సస్యరక్షణ ఆధికారి కె.వీరయ్య చౌదరి, డాక్టర్ ప్రేమరంజితమ్, సురేష్, వ్యవసాయ శాఖ జగ్గయ్యపేట అధికారులు, వత్సవాయి మండలం వ్యవసాయ శాఖ సిబ్బంది ఉద్యాన శాఖ అధికారులు సిబ్బంది, డాక్టర్ కృష్ణంరాజు ప్రోగ్రాం కోఆర్డినేటర్, డాక్టర్ రాజశేఖర్, ఎంటమాలజిస్ట్, డాక్టర్ పి.ఎన్.శివప్రసాద్ (అగ్రానమిస్ట్), గ్రామ సర్పంచ్, నాయకులు, రైతులు పురుగు మందులు విక్రేతలు పాల్గొన్నారు.

పేట వైసిపి ఇన్చార్జిగా తన్నీరు

జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జిగా మాజీ కెడిపిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావును పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియామకం చేశారు. ఈ సందర్భంగా ఆయన నియామకం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం స్థలంలో నూతన హంగులతో మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం చేయబోతున్నామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా కొన్ని కోట్లు విలువ చేసే స్థలంలో పాత మున్సిపల్ ఆఫీస్ నిరుపయోగంగా ఉందని, దానిని (బిఒటి) బిల్డ్ అండ్ ఆపరేటింగ్ ట్రాన్స్‌ఫర్ రూపంలో అధునాతన హంగులతో జగ్గయ్యపేట పట్టణానికి పేరు తీసుకువచ్చేలా నిర్మించాలని ఎంఎల్ఎ తాతయ్య నిర్ణయించినట్లు తెలిపారు. అందులో భాగంగా బుధవారం ప్రముఖ ఆర్కిటెక్చర్స్ ఎస్‌విఎ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీ వారు జగ్గయ్యపేట విచ్చేసి స్థలాన్ని, మ్యాప్‌ను బుధవారం పరిశీలించారు. అతి త్వరలో వారు సిడిపి అందజేస్తారని, టెండర్లు పిలిచి త్వరలోనే నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, టిడిపి సీనియర్ నాయకులు మైనేని రాధ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్‌ను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. రాఘవేంద్ర మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీకే రుణాలు అందిస్తుందని, కుటుంబాన్ని పోషించుకునేలా మహిళలు ముందుకు సాగాలని ప్రభుత్వ ఉద్దేశమని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఒక టీంగా ఏర్పడి మహిళలు వ్యాపార సముదాయాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి సీనియర్ నాయకులు మైనేని రాధ, పాల్గొన్నారు.

నందిగామ సబ్ రిజిస్ట్రార్‌గా దుర్గారాణి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ సబ్ రిజిస్టార్ గా ఖాజా దుర్గా రాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రయవిక్రయాలకు సంబంధించి సలహాలు సూచనలు సమస్యలు ఏమైనా ఉంటే తనని నేరుగా సంప్రదించాలని కోరారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ నిబంధనలకు లోబడే కార్యకలాపాలు కొనసాగిస్తామని అమె వెల్లడించారు.

మండల సమైక్య అధ్యక్షురాలుగా భీమిశెట్టి

ప్రజాశక్తి - గంపలగూడెం : మండల సమైక్య అధ్యక్షురాలుగా భీమిశెట్టి రామలక్ష్మి ఏకగ్రీవమైంది. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో ఇఒ ప్రెసిడెంట్లు, బుక్ కీపర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం రాంబాబు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. అందులో ఉపాధ్యక్షురాలుగా, నాగోలు విజయ కుమారి, కార్యదర్శి కోలా మాధవి, జనరల్ సెక్రెటరీ ఎం.రజని, కోశాధికారి ముచ్చంతాల యశోద ఏకగ్రీవమైన వారిలో ఉన్నారు.

వెలుగు ఎపిఎంగా రామకృష్ణ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలం వెలుగు ఎపిఎంగా బొలగాని రామకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అగిరిపల్లి మండలం నుండి బదిలీపై వచ్చారు. రెడ్డిగూడెం క్లస్టర్ సిసిగా ఎం.మణి, కూనపరాజుపర్వ క్లస్టర్ సిసిగా ఎస్.సుందరమ్మ విధుల్లో చేరారు.

చెరువులో పూడిక తీత

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పట్టణంలో గల బైపాస్ రోడ్డులో గల బుద్ధుని విగ్రహం వద్ద చెరువులో గుర్రపు డెక్క పూడిక తీత పనులను స్థానిక నేతలు, అధికారులతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ అందరూ రోజువారి దినచర్యలో పడి ఆహ్లాదానికి దూరమైపోతున్నారు. అన్ని వర్గాల ప్రజల మానసిక వికాసానికి పర్యాటక రంగం ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, అధికారులు పాల్గొన్నారు.

యోగా ఉచిత తరగతులు

ప్రజాశక్తి- నందిగామ : మండలంలోని అడవి రావులపాడు గ్రామంలో యూనివర్సల్ యోగా సెంటర్ ఆధ్వర్యంలో యోగా గురుజి గాడిపర్తి సీతారామారావు ఉచిత యోగ క్లాసులు నిర్వహించారు. శుక్రవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా యోగా శిక్షణ ఇచ్చారు. ఎంపీపీ. ఆకుల హనుమంతురావు (రంగ), ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు గడ్డం నారాయణరావు, కూటమి నాయకులు రోశయ్య, గోపి, ప్రధానోపాధ్యా యులు గడ్డం నారాయణ, ఉపాధ్యాయులు బెనర్జీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

ప్రజాశక్తి - కంచికచర్ల, నందిగామ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం కంచికచర్ల వీరులపాడు మండలాల రిటైర్డ్ ఎంప్లాయిస్ సేకరించిన మొత్తాన్ని శుక్రవారం ఎంఎల్ఎ తంగిరాల సౌమ్యకు అందజేశారు. వారు సేకరించిన మొత్తం రూ.11,116లు ముఖ్యమంత్రి సహాయనిధికి చెక్ రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వారిని సౌమ్య అభినందించి మాట్లాడారు. బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు సానె రామ్మోహన్‌రావు, తాడపనేని లక్ష్మణరావు, పెద్దినీడి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ సౌమ్యకు చెక్కును అందజేస్తున్న రిటైర్డ్ ఎంప్లాయీస్

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
7
శనివారం 28 సెప్టెంబర్ 2024

సిఇఒ బాధ్యతలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిగా కె.కన్నమనాయుడు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. తొలుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరంలోని వారి ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన అనంతరం ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు, బాధ్యతలు చేపట్టిన సిఈఓని జిల్లా ప్రజా పరిషత్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

బుద్ధప్రసాద్‌కు సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి: శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ కృషితో లంక రైతులకు పంట నష్టం సకాలంలో అందిందని రైతులు అన్నారు. శుక్రవారం అవనిగడ్డలో బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్‌లను వెలివోలు పరిధిలోని చీడేపూడి లంక రైతులు కలిసి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైతులు పెనుమత్స కృష్ణ, పెనుమత్స రాజారత్నం, పెనుముచ్చ అశోక్, కుంపటి శివశంకర్, కొక్కిళగడ్డ సురేష్, కొడాలి సుబ్బారావు, కోనేరు శ్రీనివాసరావు, రాజారావు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-పమిడిముక్కల: పమిడిముక్కల మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల అభివృద్ధి అధికారి విటల్‌పాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి కాసాని వేదసప్రజ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణకుమారి, సూపర్వైజర్ కృష్ణమోహన్, వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డి, ఎంపీటీసీలు మేరుగా లక్ష్మి, రాజేశ్వరి, వంశీ, కొడమంచిలి మహేష్ పాల్గొన్నారు.

వాటర్‌కూలర్ ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో హడ్కో సంస్థ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌ను స్థానిక ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో పచ్చదనం పెంపొందించి, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేందుకు వీలుగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హడ్కో సంస్థ జాయింట్ జనరల్ మేనేజర్ కె.విజయ్ కుమార్, సీనియర్ మేనేజర్ టి.సుబ్బారావు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా. సంజయ్ మంత్ర , జనసేన సమన్వయకర్త ముప్పా రాజ , కంకిపాడు ప్రభుత్వాసుపత్రి మాజీ ఛైర్మన్ యలమంచిలి కిషోర్‌బాబు, కంకిపాడు టిడిపి అధ్యక్షులు సూదిమళ్ల రవీంద్ర పాల్గొన్నారు.

రవాణాధికారి బాధ్యతలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లా రవాణా అధికారిగా జి.మనీషా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ ఇటీవల చేసిన బదిలీల్లో విశాఖ పట్నం నుండి కృష్ణాజిల్లాకు వచ్చారు. తొలుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మలను మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం బాధ్యతలు చేపట్టారు.

నున్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విద్యాశాఖ అధికారికి యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సుదీర్ఘకాలం నుండి అపరిష్కృతంగా నున్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యాశాఖ ఎడి అజీజ్ కు మరియు నగరపాలక సంస్థ కమిషనర్ బాపి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి సుమారు 10 సంవత్సరాలు కావస్తుందని, ఈ నాటికీ ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సౌకర్యాలు, ఉత్తర్వులు ఇదే విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న మున్సిపల్ టీచర్లకు మాత్రం వర్తించడం లేదన్నారు. మున్సిపల్ హైస్కూల్లో ఇప్పటికీ తగినంత మంది సబ్జెక్టు టీచర్లు లేరని. 3,4,5 తరగతులను విలీనం చేశారు తప్ప ఆ తరగతులు బోధించడానికి స్కూల్ అసిస్టెంట్ లను ఇవ్వలేదన్నారు. ప్రమోషన్లు, బదిలీలు కూడా రెగ్యులర్గా జరగడం లేదని ఎప్పుడు నిర్వహిస్తారో తెలియదని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్లకు ఇచ్చినట్లే మున్సిపల్ టీచర్లకు అర్బన్ ఎంయిఓ పోస్టులు ఇవ్వాల్సి వుందన్నారు. ఇక మున్సిపల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు మున్సిపాలిటీలలో నిరుపయోగంగా పడి ఉన్నాయన్నారు. జీతాల నుండి మినహాయించే సొమ్ము వారి ఖాతాలకు జమ చేసేందుకు గాని, ఖాతాలలో ఉన్న సొమ్ము అవసరాలకు వినియోగించుకునేందుకు గాని అవకాశం లేకుండా పోయిందన్నారు. ఈ సమస్యలపై ఎన్నిమార్లు ప్రాతినిధ్యం చేసినా అవి పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. మున్సిపల్ టీచర్ల ఆందోళన రోజు. రోజుకూ తీవ్రమవుతుందని. ఈ నేపథ్యంలో వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కార్యాచరణ చేపట్టాలని యుటిఎఫ్ నిర్ణయించిందన్నారు. మున్సిపల్ హైస్కూళ్ళలో తగినంత మంది సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు వీలుగా ఎసిటి, పండిట్, పియిటి పోస్టులను అప్ గ్రేడ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రాష్ట్ర కార్యదర్శి కె ఏ.ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజా శ్రీధర్, మచిలీపట్నం నగర అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకటేశ్వరరావు, ఓవి నాగేంద్రరావు ఉన్నారు.

సత్తా చాటిన శ్రీకాకుళం విద్యార్థులు

ప్రజాశక్తి-ఘంటసాల: స్వర్ణనాంధ్ర 2047 కార్యక్రమంలో భాగంగా ఘంటసాల మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీకాకుళం విద్యార్థులు ప్రధమ స్థానంలో వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు భువనేశ్వరి తెలియజేశారు. 9వ తరగతి చదువుతున్న ఆత్కూరి జ్యోతి వ్యాస రచనలో, తోపుల హంసిక ఫణిదేవి వక్తృత్వంలో ప్రథమస్థానం పొంది ఎంఇఒ నుండి బహుమతులు అందుకున్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-మొవ్వ: స్థానిక మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష, ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, డిస్ట్రిక్ బ్లైండ్నెస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసరమైన వారికి కంటి అద్దాలు, శస్త్ర చికిత్సల కొరకు రిఫరల్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు శివశంకర్, శ్రీలక్ష్మి, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ ఏడుకొండలు, ఎంపీపీ కొండేటి ఇందిర, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు లయన్స్ క్లబ్ చేయూత

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం): బాపులపాడు మండలం వేలేరు గ్రామంలోని నేతాజీ శుభచంద్రబోస్ అవాసియా విద్యాలయ (అమ్మ నిలయం) పాఠశాలకు హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్లేట్స్, గ్లాస్‌లు వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్ మేడికొండ బుచ్చి బాపయ్య, హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కళ్లేపల్లి నారాయణరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన వ్యాయమ ఉపాధ్యాయుడు బొల్లెద్దు భాగ్యరాజుకు అభినందనలు తెలిపారు. 110 మంది విద్యార్థులకు 13 వేల రూపాయలు విలువ చేసే స్టీల్ ప్లేట్స్, గ్లాస్‌లు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుంకర సునీత, లయన్ జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కినేని ఫణింద్ర కుమార్, లయన్ నండూరి శర్మ,అక్కినేని రాఘవేంద్రావు, మాకినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు

అంగన్వాడీ కేంద్రాలకు ఉపకరణాలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం): హనుమాన్ జంక్షన్‌లో స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఐదు అంగనవాడి కేంద్రాలకు ఉపకరణాలు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్ మాట్లాడుతూ అంగనవాడి పిల్లలకు నోట్ పుస్తకాలు వాటర్ క్యాన్లు, బ్లాక్ బోర్డు, పల్లలు గ్లాసులు గిన్నెలు చాపలు ఈ విధంగా అనేక ఉపకారణాలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ రమణ, దాసరి బెనర్జీ, యోగా ప్రిన్సిపాల్ రామకృష్ణ, యార్లగడ్డ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్‌కు సన్మానం

ప్రజాశక్తి-పమిడిముక్కల

మండల సర్వేయర్లు బేతపూడి మణికుమార్ బదిలీపై గుడివాడ వెళుతున్న సందర్భంగా శుక్రవారం ఆయన్ను సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఆయన సేవలను ప్రతిఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సర్వే విషయాలలో, విధి నిర్వహణలో అందరి ప్రశంసలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పడాలి యేసుపాదం, సర్వేయర్ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నెప్పల్లిలో కబడ్డీ టోర్నమెంట్

ప్రజాశక్తి-కంకిపాడు

కంకిపాడు మండల స్థాయి అండర్ 14, 17 బాల బాలికలకు కబడ్డీ టోర్నమెంట్స్ అండ్ సెలక్షన్స్ నెప్పల్లి జిల్లా పరిషత్తు హైస్కూల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలకు కంకిపాడు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ మరియు ప్రవేట్ పాఠశాలలోని బాలబాలికలు కబడ్డీ టీమ్స్ పాల్గొన్నాయి టోర్నమెంట్‌ను రీజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మహబూబ్ బాషా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు మండల క్రీడా అధికారి హరి గోపాల్, సబ్ జోన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులైన భవాని, మురళి తదితరులు పాల్గొన్నారు.

20 మందికి ఉద్యోగావకాశం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్: రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డిఆర్‌డిఎ - సీడాప్ సంయుక్త అద్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు శుక్రవారం మచిలీపట్నం లోని పోతేపల్లిలో గల ఇమిటేషన్ జ్యువెలరీ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ పార్క్ నందు జాబ్ మేళా నిర్వహించినట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు మరియ ఇమిటేషన్ జ్యువెలరీ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి అంకెం జితేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి డి.విక్టర్ బాబు, ది ఇమిటేషన్ జ్యువెలరీ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి అంకెం జితేంద్ర కుమార్ మాట్లాడుతూ మొత్తంగా 112 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా, వారిలో 20 ఎంపిక కాగా మిగిలిన వారిలో 113 మంది షార్ట్ లిస్ట్ అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడప్ జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి సూర్య నరేంద్ర, కె.దిలీప్, ఎ.వి.బాబు, రాహుల్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తికాలనీలో సమస్యలు పరిష్కరించండి : సిపిఎం

ప్రజాశక్తి-గుడివాడ: గుడివాడ పట్టణంలో శ్రీకాళహస్తి కాలనీలో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.

శుక్రవారం శ్రీకాళహస్తి కాలనీలో సిపిఎం నాయకులు పర్యటించి మాట్లాడుతూ ఈ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు అయినా మౌలిక వసతులు కల్పించక పోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. అధిక వర్షాలు కురవడం వల్ల కాలనీ అంతా చెత్తతో నిండిపోయి ఉందని, త్రాగునీరు వారానికి ఒక్కసారి కూడా రావట్లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. వీధిలైట్లు కూడా సరిగా వెలగటం లేదని రాత్రిపూట పాములు భయంతో బతకాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రీకాళహస్తి కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా కార్యదర్శి రజిని, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి రేపాని కొండ, మధు, భవాని, ఈశ్వరమ్మ, తమ్మిశెట్టి వెంకటరమణ, మంజు తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు రిజిస్ట్రార్‌కు సత్కారం

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు రిజిస్ట్రార్ త్రినాథరావుతో పాటు మరో ఐదుగురు సిబ్బంది బదిలీ కావడంతో స్థానిక టీడీపీ నేతలు, స్థానికులు సన్మానించారు.

త్రినాథరావు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. పుష్పగుచ్ఛాలు ఇచ్చి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, యలమంచిలి కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అల్జీమర్స్‌పై వైద్యులకు శిక్షణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆవరణలోని లెక్చర్ గ్యాలరీ-2 నందు ప్రొఫెసర్ హెచ్‌ఓడి మరియు ఎకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డా. వి స్వర్ణలత ఆధ్వర్యంలో శుక్రవారం అల్జీమర్స్ వ్యాధిపై ఒక రోజు సీఎంఈ నిర్వహించారు. స్థానిక మెడికల్ కళాశాల డాక్టర్లతో పాటు పెద్ద సంఖ్యలో మెడికల్ కాలేజీల డాక్టర్లు పాల్గొన్నారు. డయాగ్నోసిస్ అండ్ ట్రీట్మెంట్ వ్యాధిపై జిఎంసి ప్రిన్సిపాల్ ఎన్ వి సుందరాచారి, బయో కెమికల్ యాస్పెక్ట్స్ ఆఫ్ అల్జీమర్స్ వ్యాధిపై ఎన్ఆర్ఐఎంసి ప్రిన్సిపాల్ డా శివ ప్రమోద్, ఎక్స్ వైస్ ప్రిన్సిపాల్ డా కె విజయ కుమారి, సెల్యులార్ బేసిస్ ఆఫ్ అల్జీమర్స్ వ్యాధిపై అసోసియేట్ ప్రొఫెసర్ డా అరుణ, ప్యాథోజెనిసిస్ ఆఫ్ అల్జీమర్స్ వ్యాధిపై అసోసియేట్ ప్రొఫెసర్ డా గీతా వాణి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా కిరణ్మయి, డా ప్రదీపా, బయో కెమిస్ట్రీ విభాగం ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

ప్రజాశక్తి-ఉయ్యూరు: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మూడురోజులుగా జరిగిన మండల స్థాయి స్కూలేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బాలబాలికల క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, యోగా, చెస్ అంశాల్లో అండర్-14, 17 బాలబాలికల ఎంపికలు నిర్వహించారు. మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలు త్వరలో జరుగునున్న నియోజకవర్గ స్థాయి ఎసీఎఫ్ పోటీలలో మండలం తరపున పాల్గొంటారని స్పోర్ట్స్ ఇన్చార్జ్ జీవీ రమణ తెలిపారు. ఎంఈవో బి.సుధారాణి, పాఠశాల హెచ్ఎం కె. జ్యోత్స్నదేవి పర్యవేక్షించారు.

రైల్వేస్టేషన్లో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెడన: రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక వ్యక్తి శుక్రవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నెల్లూరు జిల్లా కొవ్వూరు మండలం చినపడుగుపాడు నేతాజీ నగర్ కు చెందిన సముద్రాల శివశంకర్ (41) శివశంకర్ పెడన మండలం బల్లిపర్రు నివాసం ఉంటున్నాడు. మచిలీపట్నం పెట్రోల్ బంకులో పనిచేస్తూ సొంతూరుకు నేతాజీ నగర్ వెళ్లి వస్తుండగా శుక్రవారం ఉదయం పెడన రైల్వే స్టేషన్‌లో రైలు దిగాడు. అనంతరం తన ద్విచక్ర వాహనాన్ని తీసుకుని వస్తున్న సమయంలో గుండెపోటు రావడంతో కింద పడిపోయాడు. ఘటన స్థలానికి చేరుకున్న పెడన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

బందోబస్తు పరికరాలను పరిశీలిస్తున్న సిపి రాజశేఖర్ బాబు

దసరా బందోబస్తు పరికరాల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దసరా శరన్నవరాత్రి మహో త్సవాల సందర్భంగా బందోబస్త్ సిబ్బంది ఉపయోగించు పరికరాలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు కమాండ్ కంట్రోల్‌ను సందర్శించి అక్కడ సిద్ధం చేసిన పోలీసు బందోబస్తు పరికరాలను పరిశీలించారు. ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని యాత్రికులకు అసౌకర్యం, అవాంచనీయ సంఘటనలు జరుగకుండా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ బందోబస్త్ ఏర్పాట్లలో భాగంగా సిబ్బంది ఉపయోగించే బెల్ హెల్లర్స్, రోప్, మైక్ అనౌన్స్‌మెంట్ సాధనాలు, లైట్స్ సి.ఎ.ఆర్.గ్రౌండ్‌లో పరిశీలించి అధికారులకు పలు సూచనలు అందించారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్, తూర్పు జోన్ డి.సి.పి. గౌతమి షాలి, ఏ.బి.టి.ఎస్.ఉదయారాణి, సి.ఎ.ఆర్ అధికారులతో కలిసి ఏ.ఆర్.గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించి అన్ని ముఖ్య ప్రదేశాలను కవరయ్యేలా సిసికెమెరాలను ఏర్పాటు చేసి వాటిని నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జరీ చేశారు. నగర పోలీస్ కమిషనర్ వెంట ఎ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కుక్కలు, కోతుల బెడద అరికట్టాలి

కౌన్సిల్‌లో సభ్యులు డిమాండ్

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలో కుక్కలు, కోతులు బెడద అరిక ట్టాలని తిరువూరు నగర పంచాయతీ కౌన్సిలర్లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు నాళ్ళ సురేంద్ర, షేక్ అబ్దుల్ హుస్సేన్ కోతులు, కుక్కలు బెడదపై చర్చించారు. వీధి కుక్కల దాడిలో పలువురు గాయపడుతున్నందున తగు చర్యలు చేపట్టాలని కుక్కలు, కోతులను పట్టి దూరంగా వదిలి పెట్టాలని కౌన్సిలర్లు కోరారు. దోమకాటుతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, మోదుగు ప్రసాద్, మూడు దుర్గారావు కోరారు.

ఆటో డ్రైవర్ నిజాయితీ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రైతు పేట ఆటో స్టాండ్ వర్కర్స్ యూనియన్‌కు (సిఐటియు) చెందిన ఆటో డ్రైవర్ సురేష్ తన నిజాయితీ చాటుకున్నారు. నందిగామకు చెందిన తులసమ్మ అనే వృద్ధురాలు బుధవారం ఆటోలో ప్రయాణిస్తుండగా గొలుసు పడిపోయింది. ఆటోలో పడి ఉన్న బంగారు గొలుసు సురేష్ గుర్తించి నందిగామ పోలీసులకు అప్పగించారు. నందిగామ సిఐ వైవిఎల్ నాయుడు, సురేష్‌ను అభినందిస్తూ సత్కరించారు. బాధితులకు ఆటో డ్రైవర్ సురేష్ గొలుసును అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కటారపు గోపాల్, రైతు పేట ఆటో స్టాండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు రవి, సిఐటియు నాయకులు గోపి నాయక్, హుస్సేన్, ఆటో డ్రైవర్‌లు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన సిఐటియు అన్నదాన కేంద్రాలు

వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : ఎ.వి.నాగేశ్వరరావు

భోజనం వడ్డిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-విజయవాడ : సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో నిర్వహిస్తున్న అన్నదాన కేంద్రాల ఏర్పాటు శుక్రవారానికి రెండో రోజుకు చేరింది. వన్‌టౌన్‌లోని పాతరాజరాజేశ్వరీపేట, ఎల్‌బిఎస్‌నగర్, డాబాకొట్లు సెంటర్‌లో నిర్వహించిన అన్నదాన కేంద్రాల్లో వేలాది మంది వరద బాధితులు భోజనం చేశారు. ఈ కేంద్రాలను సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.అజయ్‌కుమార్, రాష్ట్ర నాయకులు సిహెచ్.బాబూరావు తొలుత అన్నదానం కేంద్రాలను ప్రారంభించి, వరద బాధితులకు వారు స్వయంగా అన్నం వడ్డించారు. ఎవి నాగేశ్వరరావు మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని విమర్శించారు. నేటికీ వరద సహాయం అందకా వేలాది మంది బాధిత ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. సర్వం కోల్పోయి లక్షలాది రూపాయలు నష్టపోగా, కంటితుడుపు సాయంగా రూ.25 వేలు, పై అంతస్తుల్లో వారికి రూ.10 వేలు ఇచ్చామని ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటుందని అన్నారు. వరద వచ్చి నేటికీ నెల రోజులు అవుతున్నా...నష్టపోయిన వరద బాధితులందరినీ గుర్తించడం, వారికి తగిన పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందని అన్నారు. నిలువ నీడ లేక, వండుకోవడానికి సరైన వసతి లేక సిఐటియు నిర్వహిస్తున్న అన్నదాన కేంద్రాలకు వేలాది మంది వరద బాధితులు వచ్చి భోజనం చేస్తున్నారని, ప్రభుత్వం వైఫల్యం చెందిందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికయినా ప్రభుత్వం మీనమేషాలు లెక్కించుండా వరద బాధితులందరికీ కనీసంగా రూ. 50 వేలు ఇవ్వడంతోపాటు వారికి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కార్మికుల నుంచి అందిన సహాయ సహకారాలతో వరద బాధితులకు అన్నదాన కేంద్రాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎ.కమల, పశ్చిమ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రావు, ఇవి నారాయణ, సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, నాయకులు భూపతి రమణారావు, బోయి సత్యబాబు, ఎం.సోమేశ్వరరావు, టి.ప్రవీణ్, చింతల శ్రీను, ఎం.బాబూరావు, పీరు సాహేబ్, ఎస్ సుబ్బారెడ్డి, శంకరయ్య, సూరిబాబు, పి.కృష్ణ, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలే లక్ష్యం

యూనియన్ బ్యాంక్ ఎజిఎం వివేకానంద్

శిక్షణా తరగతుల్లో జనరల్ మేనేజర్ వివేకానంద్, సిబ్బంది

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వివిధ భాషలను అధ్యయనం చేయటం ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించవచ్చని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కేంద్ర కార్యాలయం (ముంబై) అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వివేకానంద్ అన్నారు. హిందీ ప్రచారసభ హైదరాబాద్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం విజయవాడ పరిధిలో హిందీ భాషా ప్రాంతాల నుండి పనిచేస్తున్న యూనియన్ బ్యాంక్ అధికారులు, ఉద్యోగులకు ప్రాంతీయ భాషకు తెలుగులో ప్రావీణ్యత పొందటానికి శిక్షణా తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. విజయవాడ వన్‌టౌన్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయంలో శిక్షణా తరగతుల ప్రారంభ సభకు ముఖ్య అతిథులుగా హిందీ ప్రచారసభ హైదరాబాద్ అధ్యక్షుడు ప్రొఫెసర్ చంద్రదేవ్ కవ్‌డే, జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి, పరీక్షా సంచాలకులు ప్రొఫెసర్ సురేష్ పురీ, కన్వీనర్, శృతికాంత్ భారతి, అధ్యాపకులు లక్ష్మినారాయణ, విజయవాడ జోనల్ కార్యాలయం అధికారి సి.వి.ఎన్.భాస్కర్‌రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ హిందీ భాషా ప్రాంతాల నుండి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి, తెలుగు భాష అనర్గళంగా మాట్లాడడానికి ఈ తరగతులు చాలా బాగా ఉపయోగపడతాయన్నారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజయవాడ జోనల్ కార్యాలయం పరిధిలోని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యూనియన్ బ్యాంకు వారు తమకు ఇచ్చిన బాధ్యతలను సఫలీకృతం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ప్రతినిధులు వివేక్ సుధతో పాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. తొలుత అతిథుల చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.

రేపు కార్డియలాజికల్ సొసైటీ వాక్ ఫర్ హార్ట్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ఈ నెల 29న వరల్డ్ హార్ట్ డే సందర్భంగా 'వాక్ ఫర్ హార్ట్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కార్డియలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఎపి చాప్టర్ ట్రెజరర్ డాక్టర్ ఎ.పూర్ణానంద్ తెలిపారు. లబ్బీపేట మనార్ ఫుడ్ ప్లాజాలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరల్డ్ హార్ట్ డే సందర్భంగా తమ సొసైటీ ఆధ్వర్యంలో గుండె సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. గుండె ఆరోగ్య పరిరక్షణకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు గానూ వాక్ ఫర్ హార్ట్, లవ్ యు ఆంధ్రప్రదేశ్ పేరుతో 5కె వాక్‌థాన్ నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఆదివారం ఉదయం 6 గంటలకు శారదా కళాశాల వద్ద ఈ వాక్ ఫర్ హార్ట్ ప్రారంభమవుతుందని, అక్కడి నుంచి బిఆర్‌టిఎస్ రోడ్డు మీదుగా వాక్‌థాన్ కొనసాగుతుందని వివరించారు. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ప్రారంభిస్తారని అన్నారు. ప్రఖ్యాత కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.రమేష్ బాబు, విజయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చైర్మన్ తట్టి అర్జునరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ విజయవాడ లాఫ్టర్ క్లబ్ పూర్వ ప్రెసిడెంట్ తొండెపు వెంకట హనుమంతరావు, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిన్నం రామకృష్ణ తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. కార్డియలాజికల్ సొసైటీ ఎపి చాప్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ జాన్ సతీష్, కార్డియలాజికల్ సొసైటీ ఎపి చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జె.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ గుండె నొప్పిని నిర్లక్ష్యం చేయవద్దని, 40 ఏళ్ల వయసు దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. గుండె నొప్పి వచ్చిన తొలి గంట సమయం గోల్డెన్ అవర్‌గా పరిగణించబడుతుందని వివరించారు. అనంతరం పోస్టర్లను డాక్టర్ ఎ. పూర్ణానంద్, డాక్టర్ జాన్ సతీష్, జె.శ్రీమన్నారాయణ ఆవిష్కరించారు.

పోస్టరు ఆవిష్కరిస్తున్న దృశ్యం

పద్మశాలీలనే కార్పొరేషన్ డైరెక్టర్లుగా నియమించాలని వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పద్మశాలి కార్పొరేషన్‌లో కేవలం పద్మశాలి కులస్తులనే డైరెక్టర్లుగా నియమించాలని, 15 మంది డైరెక్టర్లలో ఇరువురిని దేవాంగ కులానికి చెందిన వారిని నియమించారని వారి బదులుగా పద్మశాలీలనే నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికిరణ్ మునగాల శుక్రవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్‌గా పద్మశాలికి చెందిన నందం అబద్ధయ్యను నియమించడం అభినందనీయమన్నారు. 15 మంది డైరెక్టర్ల నియామకంలో పద్మశాలీలు 13 మంది ఉన్నారని, మిగతా ఇద్దరూ దేవాంగ కులానికి చెందిన వాళ్లు పద్మశాలి కార్పొరేషన్‌లో డైరెక్టర్లుగా నియామకం చేయడం జరిగిందన్నారు. పద్మశాలి కార్పొరేషన్ అని చెప్పి వేరే కులం వాళ్ళని నియమించడం సమంజసం కాదని పేర్కొన్నారు.

నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ

ప్రజాశక్తి- నందిగామ : డూలాస్ ట్రస్టు నందిగామ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో డూలాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు దుస్తులు శుక్రవారం పంపిణీ చేశారు. నందిగామ డూలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ క్రీస్తు సంఘం నందిగామ , గోల్డెన్ బర్డ్స్, వివేకానంద యుపి స్కూల్ విద్యార్థులు వరదబాధితుల సహాయార్థం ఆహారం, బట్టలు నిత్యవసర సరుకులు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. డూలాస్ ఫ్యామిలీ ట్రస్ట్ క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు ఆహారం బట్టలు పంపిణీని చిన్నారుల చేత ప్రారంభించారు. ట్రస్టు అధినేత డాక్టర్ పగిడిపల్లి మణి ఆనంద్ మాట్లాడారు.

స్వర్ణాంధ్రపై పోటీలు

ప్రజాశక్తి -.తిరువూరు : స్వర్ణాంధ్ర 2047వ సంవత్సరం నాటి కి లక్ష్యాలు, ఆశ యాలు గురించి ప్రజలందరికి మరింత అవగాహన పెంచాలనే ఉద్దేశంతో విద్యా శాఖ ఆదేశాల మేరకు శుక్ర వారం తిరువూరు మండల విద్యా శాఖ కార్యాలయంలో విద్యార్థులకు మండల స్థాయిలో వ్యాస రచన, వక త్వంపు పోటీలు జరిగాయి. వక్తృత్వ పోటీల్లో గాను గపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.తేజశ్రీ, ప్రథమస్థానం, తిరువూరు గురుకుల విద్యాలయం విద్యార్థి జి.లోకేష్, పి.సాగర్, ద్వితీయ, తృతీయ స్థానాలు వ్యాసరచనలో కె.సందీప్ ప్రథమస్థానం, గానుగపాడు ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్.మేఘన ద్వితీయస్థానం, తిరువూరు బాలికోన్నత పాఠశాల విద్యార్థిని ఎస్‌కె సమీనా, తృతీయస్థానంలో గెలుపొందారు.

సోనీ హెడ్‌ఫోన్లు విడుదల

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : సోనీ ఇండియా ఎండిఆర్-ఎ1 రిఫరెన్స్ క్లోజ్డ్ మానిటర్ హెడ్‌ఫోన్‌లను విడుదల చేసినట్లు సోనీ రీజనల్ ఇన్‌ఛార్జి కె.మోహనరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది సంగీత సృష్టికర్తలు, ఆడియోఫిల్స్, సౌండ్ ఇంజనీర్‌ల కోసం రూపొందించ్ బడిందన్నారు. ఏ వాతావరణంలోనైనా తాము విన్న సంగీతాన్ని ఉత్పత్తి చేయడానికి ఇది ఉపయోగపడు తుందని తెలిపారు. హెడ్‌ఫోన్‌లు అధిక సౌండ్ ఐసోలేషన్‌తో క్లోజ్డ్ అకౌస్టిక్ స్ట్రక్చర్‌ను కలిగి ఉంటాయని తెలిపారు. ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడిన, తేలికపాటి, సౌకర్యవంతమైన డిజైన్‌తో వినియోగదారులు స్టూడియోలో ఉన్నట్లుగా వారి సొంత పరిసరాలను సృష్టించుకోవడానికి వీలు కల్పిస్తుందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.